# వెంటనే ధాన్యం తూకం వేయండి




తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి, రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దు

వరిధాన్య సేకరణ ప్రక్రియను పారదర్శకంగా వేగంగా పూర్తి చేయాలి : కలెక్టర్ సత్యప్రసాద్




కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 2, మే 2026 | 16 పేజీలు





# ష్.. ! గప్ చుప్...

2లో

మా ఏరియాలో ఏం జరగలేదు..

అటవీ శాఖ అధికారుల అబద్ధాల వేట..

జరిగిన ప్రతిదాన్ని గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నం..

తప్పులను కప్పిపుచ్చేందుకు తాపత్రయం..

మేము "మోనార్కులం" అటవీశాఖలో ఏం జరిగినా మీడియాకు చెప్పం" తెలియనివ్వం

ఇదే మా స్టైల్ .. మంగేళ సెక్షన్ పరిధిలో అటవీశాఖ అధికారుల తీరు.. సందేహాస్పదంగా అటవీ శాఖ అధికారుల తీరు, వారి పనితీరుపై అనుమానాలు..

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని అటవీ శాఖలో ఏం జరుగుతోంది? ఒక్క వైపు వన్యప్రాణులు ప్రాణాలు కోల్పోతుంటే, మరోవైపు అడవులు ధ్వంసమవుతున్నాయి.వరుస విద్యుత్ ఘాతాల (కరెంట్ షాక్) సంఘటనలు వెలుగు చూస్తున్న అటవీ శాఖలో అధికారులు మాత్రం "ఏమీ జరగలేదు.. అంతా సవ్యమే" అంటూ బుకాయిస్తున్నారు. రక్షించాల్సిన చేతులే నిజాలను సమాధి చేస్తున్నాయా? అంటే క్షేత్రస్థాయి పరిస్థితులు అవుననే సమాధానం చెబుతున్నాయి.

# కార్మికలోకం.. కలిసికట్టుగా ఉద్యమించాలి..












# 5న జాబ్ మేళా

నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి..

కలెక్టర్ చిత్రా మిశ్రా పోస్టర్ విడుదల..




**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99వ రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు మే 5వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం కలెక్టర్ తన కార్యాలయంలో టాస్క్, ఎంప్లాయిమెంట్, ఇండస్ట్రియల్, స్పోర్ట్స్ శాఖల అధికారుల సమక్షంలో జాబ్ మేళా పోస్టర్‌ను విడుదల చేశారు.







# కమలాపూర్‌లో మద్యం దుకాణాల అక్రమ దందా:

### ఎక్సైజ్ అధికారుల తీరుపై బీజేపీ సర్పంచులు మండిపాటు
### "ఎంఆర్‌పీకి అమ్మితే దాడులు, అధిక ధరలకు అమ్మితే అండ": బండి కళాధర్ ఆరోపణ

కమలాపూర్: ప్రభాతవార్త.
కమలాపూర్ మండలంలో మద్యం దుకాణాల నిర్వహణ, ఎక్సైజ్ శాఖ పనితీరుపై భారతీయ జనతా పార్టీ సర్పంచులు, నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్కాజిగిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ నేతలు ఎక్సైజ్ అధికారులపై సంచలన ఆరోపణలు గుప్పించారు. కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ, "ఎక్సైజ్ శాఖ అధికారులు తమ బాధ్యతలను గాలికొదిలేసి మామూళ్ల మత్తులో జోగుతున్నారు. మద్యం దుకాణాలను నియంత్రించాల్సిన వారే, విచ్చలవిడి విక్రయాలను ప్రోత్సహిస్తున్నారు. ఇది చూస్తుంటే కీకంచె చేను మేసినట్టుకి ఉంది" అని ధ్వజమెత్తారు. గ్రామపంచాయతీ తీర్మానం చేసి బెల్ట్ షాపులను నిషేధించినా అధికారులు పట్టించుకోవడం లేదని, పైగా కొన్ని గ్రామాల్లో మాత్రమే దాడులు చేసి వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. "మద్యం ఏరులై పారుతోంది. యువత చెడుదారులు పడుతోంది. అసాంఘిక కార్యకలాపాలు, రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతు న్నాయి. అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇవన్నీ ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం వల్లే" అని సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్‌పీ ధరలకే మద్యం అమ్మితే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ అధిక ధరలకు అమ్మి ప్రజలను దోచుకుంటే సహించబోమని హెచ్చరించారు. కమలాపూర్ మండలాన్ని బెల్ట్ షాపు రహిత మండలంగా మార్చాలని, ఇందుకు అధికారులు సహకరించాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు.

**సిండికేట్ దందాకు ఎక్సైజ్ అండ:**
బండి కళాధర్ బీజేపీ సీనియర్ నాయకుడు బండి కళాధర్ మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖపై మరింత తీవ్రంగా విరుచుకుపడ్డారు. "మండలంలోని ఐదు మద్యం దుకాణాలు సిండికేట్‌గా మారి ప్రజల రక్తం తాగుతున్నాయి. క్వార్టర్‌పై రూ.15, హాఫ్‌పై రూ.30, ఫుల్‌పై రూ.60 వరకు ఎంఆర్‌పీకి అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ అక్రమ దందాకు ఎక్సైజ్ శాఖ అండదండలు పుష్కలంగా ఉన్నాయి" అని ఆరోపించారు. "ప్రతి షాపు నుంచి నెలకు రూ.40 వేల చొప్పున ఎక్సైజ్ అధికారులు మామూళ్లు తీసుకుంటున్నారు. అందుకే అధిక ధరలకు అమ్మే వారి జోలికి వెళ్లరు. ఎంఆర్‌పీకి అమ్మే వారిని టార్గెట్ చేసి బెల్ట్ షాపులపై దాడులు చేస్తున్నారు. భీమా షాపుల దగ్గరే మద్యం కొనాలికి అని ఎక్సైజ్ ఎస్ఐ బెదిరిస్తున్నాడంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు" అని కళాధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరచి బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేయాలని, సిండికేట్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే బీజేపీ నాయకులు, సర్పంచులు కలిసి ఎక్సైజ్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని, అవినీతి అధికారులను సస్పెండ్ చేయించే వరకు పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శనిగరం గ్రామ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ ఐలుకొమూరు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు కనుకుంట్ల అరవింద్, తుమ్మ శోభన్ బాబు, కొండం శ్రీనివాస్, కరుణాకర్ గౌడ్, ప్రసాద్, రాజేందర్, రఘుపతి, ఒదెలు, రఘు, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సొంత ఎజెండా వదిలి....
## ఐక్య పోరాటాలతో డంపింగ్ యార్డ్ రద్దు సాధ్యం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:
ప్రజల ఆరోగ్యం పై ప్రభావం చూపే, పంటలకు, వ్యవసాయంకు కీడు చేసే డంపింగ్ యార్డ్ ప్రాజెక్టు రద్దు ఐక్య పోరాటాలతోనే సాధ్యమవుతుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం రాత్రి హుజూరాబాద్ పట్టణంలోని వివిఆర్ ఫంక్షన్ హాల్ లో డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కూటమి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ... ప్రజల ముఖ్యమైన సమస్య పరిష్కారం కోసం రాజకీయ పార్టీలు సొంత ఎజెండాలను వదిలి ఐక్య కార్యాచరణకు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వం పై ఒత్తిడి పెరగాలంటే తప్పనిసరిగా అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలు కలిసి రావాలన్నారు. రాష్ట్రమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను కలిసి హుజూరాబాద్ డంపింగ్ యార్డ్ సమస్యను, డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ఈ ప్రాంతంలో జరిగే నష్టాలను ఆయనకు వివరించాలని, సిఎం దృష్టికి ప్రజల ఆకాంక్షను తీసుకొని వెళ్లాలని ఆయనను కోరాలని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసిన అనంతరం పరిస్థితులను సమీక్షించి డంపింగ్ యార్డ్ రద్దుకు ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో ఆలోచించాలని అన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు ఈశ్వర్ రెడ్డి, బండ శ్రీనివాస్, గుడిపాటి జైపాల్ రెడ్డి, పత్తి కృష్ణారెడ్డి, పరిపాటి కొండల్ రెడ్డి, వేల్పుల రత్నం, కట్కూరి మల్లారెడ్డి, పోల్సాని రామారావు, వర్దినేని రవీందర్ రావు, బెల్లి రాజయ్య, చందుపట్ల జనార్ధన్, వెంకన్న, సమ్మయ్య, వెంకట్రావు, హనుమంత రావు, రవీందర్, లక్ష్మణమూర్తి, ప్రభాకర్, రామ్ రాజేశ్వర్, ఇంద్రసేనా రెడ్డి, తాటిపెల్లి రాజన్న, రవీందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 141వ మే డే వేడుకలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:
ప్రపంచ కార్మిక దినోత్సవం 141వ మే డే వేడుకలు సందర్భంగా శుక్రవారం హుజూరాబాద్ లోని పలు ప్రాంతాల్లో కార్మికులు మే డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పోరాట ఫలితంగానే కార్మికులకు 8 గంటల పని దినాలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు, కార్మిక సంఘ నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు, ఆటో డ్రైవర్లు, రైస్ మిల్లు వర్కర్స్, హమాలీ యూనియన్ నాయకులు, తదితరులు అరుణ పతాకాన్ని ఎగురవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ డిపో జేఏసి చైర్మన్ టి. శివ దయాల్ సింగ్, సాగర్, ఎ. వెంకటరాజం, సాధుల కిషోర్, కుడికాల అశోక్, రమేష్, బుచ్చయ్య, జి. రమేష్, తాళ్లపెల్లి శ్రీనివాస్, చక్రపాణి, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ కదిరే రమేష్, మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు రాచపల్లి సరోజన, బొరగాల కుమారస్వామి, బొరగాల ప్రమీల, బొంకూరు కుమారస్వామి, హమాలీ సంఘం నాయకులు కొంకట చంద్రయ్య, రాచపల్లి సారయ్య, రాచపల్లి చంద్రయ్య, రాసపెల్లి శంకర్, మాట్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.




# నేరాలు-దారుణాలు

## వడదెబ్బకు ఓ వ్యక్తి మృతి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:



వడదెబ్బతో సమ్మయ్య మృతి చెందిన సంఘటన జమ్మికుంట పట్టణంలో పలువురిని కంటతడి పెట్టించింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం పట్టణంలోని ఆబాది జమ్మికుంట కు చెందిన బొగ్గుల సమ్మయ్య(60) అనే వ్యక్తి వ్యవసాయ పనుల నిమిత్తం శుక్రవారం పొలంలో ఎండలో తిరిగి ఇంటికి చేరుకున్నాడు. అప్పటికే అస్వస్థతకు గురయ్యిన సమ్మయ్యా కిందపడిపోగా గమనించిన స్థానికులు వెంటనే హాస్పిటల్ కి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధయించినట్లు గ్రామస్థులు తెలిపారు. సమ్మయ్య భార్య మూడు సంవత్సరాల క్రితం చనిపోయిందని, సమ్మయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ట్రాక్టర్ ట్రాలీకి ఢీకొని యువకుడి మృతి

చిగురుమామిడి, ప్రభాత వార్త :
ఒక ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం తో యువకుడి ప్రాణం పోయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రోజున రాత్రి సమయంలో గొడుగు మహేష్ (29) నివాసం కొండరాజుపల్లి, కరీంనగర్ లోని ఒ ఫైనాన్స్ కంపెనీ లో తన విధులు ముగించుకుని పల్సర్ బైక్ మీద టీజీ 36 బి 4496 ఇంటికి వెళ్తుండగా చిగురుమామిడి మండలం ముల్కనూర్ గ్రామ సమీపంలో ట్రాక్టర్ టీ ఎస్ 02 ఈజడ్ 0305 డ్రైవర్ పిట్టల రమేష్ లంబాడిపల్లి అను వ్యక్తి



అజాగ్రత్తగా, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, లైట్లు వేయకుండానే ట్రాక్టర్ యొక్క ట్రాలీ డోర్ తెరిచి ఉంచిన కారణంగా మృతుడు మహేష్ ట్రాలీకి ఢీకొని తీవ్ర గాయాలపాలై అక్కడే పడిపోయాడు. తర్వాత 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా మహేష్ అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. శవ పరీక్ష నిమిత్తం మృత దేహమును గవర్నమెంట్ హాస్పిటల్ కరీంనగర్ కి తరలించడం జరిగింది. మృతుని తండ్రి గొడుగు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దూలం పృథ్వీదర్ గౌడ్ తెలిపారు.

## మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**మానకొండూరు తహ సిల్దార్ విజయ్ కుమార్**

మానకొండూర్, ప్రభాతవార్త :
మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మానకొండూరు తాహసిల్దార్ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మానకొండూరు మండల కేంద్రంలో ఐకెపి ఎపిఎం రాజేందర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా మండలంలోని వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాహసిల్దార్ విజయకుమార్, సీఐ శ్రీలత మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఏదైనా ఉంటే తక్షణమే వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసిందన్నారు. ప్రతి మహిళ స్వయం ఉపాధితో ఎదగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు రుణాల అందజేస్తూ ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతుందన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న మహిళలు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి ప్రసాద్, రమాదేవి, ఐకెపి సీసీలు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు






# పర్యావరణ పరిరక్షణకు స్టీల్ బ్యాంక్ ప్రారంభం

**కోరుట్ల, ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణలో గ్రామ స్థాయిలోనే ఆదర్శంగా నిలుస్తూ భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో "ఎం.జి.ఎం స్టీల్ బ్యాంక్" ఏర్పాటు చేయడం విశేష స్పందన లభించింది. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే సంకల్పంతో గ్రామానికి చెందిన అందే అశోక్ ఆధ్వర్యంలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలోని దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ స్టీల్ బ్యాంక్‌ను శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉమ్మడి మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. జాతర సందర్భంగా అవసరమైన స్టీల్ ప్లేట్లు, గ్లాసులు సమకూర్చి గ్రామస్థులకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్లాస్టిక్ వాడకం మన ఆరోగ్యానికి, పర్యావరణానికి పెద్ద ముప్పుగా మారుతుందని చిన్న చిన్న మార్పులతోనే పెద్ద ఫలితాలు సాధించవచ్చున్నారు. స్టీల్ పాత్రల వినియోగం అలవాటు చేసుకుంటే ప్లాస్టిక్ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చునీ, యువత ముందుకు



వచ్చి ఇలాంటి కార్యక్రమాలకు నాయకత్వం వహించడం చాలా అభినందనీయమన్నారు. గల్ఫ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాట్లాడుతూ, "మన గ్రామాల్లో ప్రతి సంవత్సరం జరిగే శుభకార్యాలు, జాతరలు, వేడుకల వల్ల లక్షల సంఖ్యలో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు వినియోగంలోకి వస్తున్నాయనీ, ఇవి పర్యావరణాన్ని మాత్రమే కాదు, మన ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తున్నాయన్నారు. అనంతరం అందే అశోక్ మాట్లాడుతూ, "గ్రామ వాట్సాప్ గ్రూప్‌లో ఒక చిన్న ఆలోచనగా పెట్టిన సందేశానికి వచ్చిన అపార స్పందనే ఈ రోజు స్టీల్ బ్యాంక్ రూపంలో నిలిచిందనీ, ఇది ఒక్కరి కృషి కాదు, గ్రామ ప్రజలందరి సహకారమన్నారు. ఇకపై గ్రామంలో జరిగే ప్రతి శుభకార్యం, వేడుకలో ప్లాస్టిక్‌కు పూర్తిగా గుడ్‌బై చెప్పి స్టీల్ పాత్రలనే వినియోగించేలా చేయడం మా లక్ష్యంమనిషి, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ఇలాంటి మార్పులు అవసరమన్నారు. అలాగే కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామస్తులు తేలు రాజేందర్, దుంపాల మనోజ్ రెడ్డి, చ. రవీందర్ రావు, ఎనుగంటి హరీష్, వడ్లకొండ సాగర్, అంకం సృజన్, ఆలయ కమిటీ సభ్యులు వంగరి శ్రీనివాస్, కాలాస్త్రం నరేష్, మర్రి చంద్రమోహన్, కుంట నరేష్, దానవేణి గంగమల్లయ్య, కథలాపురం గంగాధర్ అలాగే కట్కం నరహరి, వడ్లకొండ గంగాధర్, కట్కం శ్రీనివాస్, దాసరి పరందాం, హన్మండ్ల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కుక్ పోస్ట్ లకు దరఖాస్తుకు ఆహ్వానం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లొ అసిస్టెంట్ కుక్ పోస్ట్ ఖాళీగా ఉందని ఎంఈఓ ఆకుల లక్ష్మినర్సయ్య తెలిపారు. ఆసక్తి గల మహిళలు తమ 7 వ తరగతి పాస్ సర్టిఫికెట్, ఆదార్ కార్డ్, వంటల్లో అనుభవం వున్న సర్టిఫికెట్ తో ఈనెల 5 వ తారీకు లోపు మాడల్ స్కూల్లో సమర్పించాలని కోరారు.

## ఎస్ఎస్సి సత్తా చాటిన విద్యార్థులను అభినందించిన సర్పంచ్

**మేడిపల్లి, ప్రభాతవార్త**



ఎస్ఎస్సి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సర్పంచ్ సంజన శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. 202526 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్‌సీ పరీక్షల్లో అద్భుత ప్రతిభతో 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఈ పరీక్షల్లో పాఠశాల విద్యార్థిని ఎ. నిహార్ష 550 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, ఎం. అనన్య 549 మార్కులతో ద్వితీయ స్థానం పొందింది. పాఠశాల నుంచి 23 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తార్ ఖలీద్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మలహలరావు, రాజేందర్ రెడ్డి, నరేష్, నరసయ్య పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**




ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలలో కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు అధిక మార్కులు సాధించిన హారిక, అంకం విహాన్, పాశం రాగవీన లను సర్పంచ్ దావనపెల్లి రామకృష్ణ, ఉప సర్పంచ్ వనపర్తి సౌమ్యక్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సన్మానించారు. ప్రిన్సిపాల్ నర్సింహా మూర్తి ఫాకల్టీ మంజుర్, సత్య నారాయణ, నరేందర్, రాజేశ్వర్, అహ్మద్, శ్రీనివాస్ చారీ, అజీమ్, పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలో శుక్రవారం ఉదయం విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో కోరుట్ల పట్టణంలోని హాజీపూర్ కు చెందిన వావిలాల నవీన్ (28) మున్సిపల్ కార్మికుడు కోరుట్ల శివారులో గల వాగులో కరెంటు వైర్ తో చేపలు పట్టుతుండగా ప్రమాదవశాత్తు కరెంటు తగిలి చనిపోయినాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు .

## గంజాయి పట్టివేత

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** పట్టణంలోని అలమయ్యగుట్ట కి చెందిన నూనె నవీన్ అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా గంజాయి నీ కోరుట్ల పట్టణంలో అమ్ముతున్నాడన్నా సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో హెచ్ఎఫ్ డీలక్స్ బండిమీద నాందేడు వెళ్లి అక్కడ గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయిని కొనుక్కొని తిరిగి కోరుట్ల కి వస్తుండగా నూనె నవీన్ అనే వ్యక్తిని పట్టుకొని అతని వద్ద ఉన్న 50 గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోను, అతి గంజాయి రవాణాకి ఉపయోగించే హెచ్ఎఫ్ డీలక్స్ వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు ఎస్సై వివరించారు. భవిష్యత్తులో ఎవరు గంజాయి ఉపయోగించిన అమ్మిన రవాణా చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్య తీసుకోబడునని హెచ్చరించారు.

# ఘనంగా మేడే వేడుకలు

**మేడిపెల్లి, ప్రభాతవార్త :**

మండలంలోని కొండాపూర్ గ్రామంలో 140వ మేడే పండగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ గ్రామ అధ్యక్షులు చెరుకూరి రాజేశం మాట్లాడుతూ కార్మికులు, రైతులు, సామాన్య ప్రజలు కలిసి తమ హక్కుల కోసం పోరాడితేనే మార్పు సాధ్యమని, పోరాటం లేకుండా హక్కులు రావన్నారు. చరిత్ర చెబుతున్నది ప్రతి రైతు తన హక్కు కోసం నిలబడాలని అప్పుడు మాత్రమే నిజమైన స్వాతంత్రం, సమానత్వం, న్యాయం సాధ్యమవుతాయన్నారు.



ఈ కార్యక్రమంలో నాయకులు ఎద్దండి భూమయ్య, పిట్టల నారాయణ, మునుగోరి హనుమంతు, బొల్లె లక్ష్మీరాజ్యం, బొల్లే రాజన్న, బట్టు రాజన్న, తాటిపాముల చిన్నయ్య,!! గంగన వేణి గంగన్న , దాసరి జగన్ , ముక్కెర రాజన్న, చెలిమెల గంగాధర్, కొండ రాజన్న, మర్రిపల్లి నర్సయ్య, మర్రిపల్లి లక్ష్మీనారాయణ, సుధా, గంగన్న, పెండం గంగారెడ్డి, సిలువేరి గంగ చారి, గుగ్గిళ్ళ గంగాధర్, అగ్గిమల్ల రఘు, బిహారి రంజిత్, సాగర్ ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

## దుంపేట లక్ష్మి నరసింహా స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రభుత్వ విప్ ఆది

**కథలాపూర్ ప్రభాతవార్త,**



కథలా పూర్ మండల దుంపేట గ్రామంలో శుక్రవారం దుంపేట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి ఈ బ్రహ్మోత్సవాల్లో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖశాంతులతో జీవించేలా స్వామివారు ఆశీర్వదించాలని ఆకాంక్షించారు ,పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ జాతరకు పరిసర గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు ఈ ఆలయం స్వయంభు క్షేత్రంగా ప్రసిద్ధి ఆలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. జాతరలో భాగంగా మహా అన్నప్రసాద వితరణ చేశారు ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్రా నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్ గ్రామం సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్, గ్రామం విడిసి సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో హక్కులు సంక్షేమం పరిరక్షణ కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలి

### ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

8 గంటల పని దినం కోసం కార్మిక ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన పోరాట యోధుల సాక్షిగా ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే స్ఫూర్తితో కార్మిక శ్రేణులు ముందుకు సాగాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం కోరుట్ల డివిజన్ కేంద్రంలో జరిగిన పట్టణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, హమాలీ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో అరుణపతాకలు ఎగురవేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పిస్తూ 141 వ మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1886 మే 1న అమెరికా దేశంలోని చికాకు పట్టణంలో హే మార్కెట్ లో వేలాదిమంది కార్మికులు సమ్మె చేస్తున్న సందర్భంగా అప్పటి బ్రిటిష్ పాలకులు నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరపడంతో వేలాది మంది ప్రాణాలు కోల్పోయి రక్తపు మడుగులో తడిసిన నెత్తుటి గుడ్డలే మేడే స్ఫూర్తి అన్నారు. నాటి నుండి పోరాడి సాధించుకున్న కార్మిక వర్గపు 29 చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిలిపివేసి పెట్టుబడుదారులకు ప్రైవేటు శక్తులకు అనుకూలంగా ఐదు లేబర్ కోడులను తీసుకొచ్చి వద్దన్నారు. దీని పరిణామం వల్ల కార్మికులు ఉద్యోగులు భద్రత కోల్పోయి చట్టాలు అమలు కాకుండా నిర్వీర్యం ఐపోతాయని , ప్రశ్నించే హక్కు లేకుండా పోతుందని అలాంటి లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, ఏన్నం రాధ, అందే వంశీకృష్ణ, తిప్పర్తి రమేష్, మొయినుద్దీన్, రామిల్లా రాంబాబు, షేక్ చాంద్ పాషా, గుండేటి పోశెట్టి, కొక్కుల గంగాధర్, సాంబార్ మహేష్, మున్సిపల్ కార్మికులు, హమాలీ, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకంతో రైతులకు మేలు

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 1, ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలను సారవంతం చేసుకోవచ్చని కలెక్టర్ హరిత అన్నారు. శుక్రవారం జిల్లాలోని సిర్పూర్ టి మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన చేపల చెరువు వద్ద కూలీలు చేపడ్తున్న పని ప్రదేశాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి దత్తారావుతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కూలీలతో మాట్లాడుతూ ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 10 గంటలలోపే పనులు ముగించుకోవాలని రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు వ్యవసాయమే కాకుండా ప్రత్యామ్నాయ దిశగా ఆలోచించాలన్నారు. ఫిష్ పాండ్ ఏర్పాటులో చేపలు పెంచడం ద్వారా రైతులకు మరింత ఆర్థిక లబ్ధి చేకూరుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ఉపాధి హామీ పథకం ద్వారా కులీలలో ఫిష్ పాండ్ పనులు చేసుకోవచ్చన్నారు. చేపల పెంపకమే కాకుండా నీటి మట్టాన్ని పెంచుకోవచ్చన్నారు. అధికారులు, కూలీల సంక్షేమ దృష్ట్యా పని ప్రదేశంలో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కూలీలకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమములో సిర్పూర్ టి ఎంపిడిఓ, స్థానిక సర్పంచ్, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

# పిల్లల మెరుగైన జీవన విధానానికి ప్రభుత్వం కృషి

**మంచిర్యాల జిల్లా**

**కలెక్టర్ కుమార్ దీపక్**

నస్పూర్, మే 1, ప్రభాతవార్త



జాతీయ ఆరోగ్య మిషన్ కింద రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా పిల్లల్లో ఏర్పడే జన్యుపరమైన లోపాలు, వ్యాధులు, ఎదుగుదల అంశాలలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించి మెరుగైన జీవన విధానం అందించేందుకు ప్రభుత్వం చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏర్పాటుచేసిన బాల భరోసా కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు వేద వ్యాస్, ఆర్.ఎం.ఓ. శ్రీధర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల వరకు పిల్లలతో ఏర్పడే జన్యుపరమైన లోపాలు, వ్యాధులు, ఎదుగుదల లోపాలను అధిగమించి పిల్లలకు మెరుగైన జీవన విధానం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పిల్లల్లో వ్యాధులను నియంత్రణ దిశగా వ్యాక్సినేషన్ అందించేందుకు ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ లోపం ఉన్న వారిని గుర్తించి సరైన వైద్య చికిత్స, పౌష్టికాహారం అందించడం ద్వారా సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రం నుండి పాఠశాల స్థాయి వరకు విద్యార్థుల ఎదుగుదలపై పర్యవేక్షి ంచడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా మహిళ, శిశు ప్రత్యేక వారం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం ద్వారా మహిళలు, పిల్లలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలతో పాటు జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని 974 అంగన్వాడీ కేంద్రాలలో ఆర్ బి ఎస్ కే వైద్య బృందాలు పర్యటించి సుమారు 38 వేల 700 మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించి, ఇందులో 21 మంది పిల్లలను గుర్తించి సూపర్ స్పెషాలిటీ వైద్యులచే వైద్యం అందించడం జరుగుతుందని, 14 సంవత్సరములు నిండిన బాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ ఇప్పించడం ద్వారా క్యాన్సర్ ను రాకుండా నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సిడిపిఓలు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, ఆర్ బి ఎస్ కే వైద్యులు, బాలల సంరక్షణ విభాగం అధికారి ఆనంద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణహిత నదిపై బరాజ్ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్

కౌటాల, మే1, ప్రభాతవార్త:



కౌటాల మండలంలోని తుమ్మిడి హెట్టి గ్రామం వద్ద ప్రాణహిత నది పై బరాజ్ నిర్మాణ ప్రాంతాన్ని ఎస్పీ నితికా పంత్, ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్, అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లా, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ కె హరిత పరిశీలించారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో బరాజ్ నిర్మాణం ద్వారా ఎన్ని టి యం సి ల నీరు లభ్యమవుతుందని , ఎన్ని ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని, ఎన్ని ఎకరాల భూమి ముంపునకు గురౌతుందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర ముఖ్య మంత్రి , నీటి పారుదల శాఖ మంత్రి , ఇతర మంత్రులు, నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులు, నిపుణులు బరాజ్ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించనున్నారని ఆ దిశగా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో కాగజ్ నగర్ డి. ఎస్. పి. వహిదుద్దిన్, కాగజ్ నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ సుద్దాల దేవయ్య, తహసిల్దార్ ప్రమోద్, ఎం. పి. డి. ఓ. ప్రసాద్, నీటిపారుదల శాఖ అధికారులు, స్థానికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో గిరి ప్రదక్షణలో భక్తుల సందడి

మల్యాల /ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం కు శుక్రవారం పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షి ణ లో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా కొండగట్టు దిగువ స్టేజి వద్ద ఆంజనేయ స్వామి విగ్రహం నుండి చేపట్టిన గిరి ప్రదక్షి ణలో జిల్లా నలుమూలల నుండి భక్తులు కాషాయం జెండా చేత పట్టుకొని జై శ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణతో గిరి ప్రదర్శన తో కొండపైకి చేరుకున్నారు, ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు తమ చిన్నారులతో కూడా కాలినడకన గిరిప్రదక్షి ణలో పాల్గొనడం విశేషం, ప్రతి నెల చేపడుతున్న గిరి ప్రదక్షి ణ కార్యక్రమానికి అపూర్వస్పందన లభిస్తుంది, కొండపైకి చేరుకున్న అనంతరం భక్తులు శ్రీ స్వామివారిని దర్శించు ఉన్నారు,

## బాల భరోసా పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల కలెక్టరేట్లో శుక్రవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, రాష్ట్ర మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి అనితా రామచంద్రన్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి బాల భరోసా పథకాన్ని ప్రారంభించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ పథకంలో 33 ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల సమస్యలు ఉన్న 26 మంది 0 5 సంవత్సరాలు ఉన్న అంగన్వాడి చిన్నారులను ఎంపిక చేసి వీరికి ఆర్ బి ఎస్ కే మరియు వివిధ రకాల స్పెషలిస్ట్ డాక్టర్ల చేతప్రత్యేకంగా పరిశీలించడం జరిగింది. చిన్న చిన్న సమస్యలు అయితే ఇక్కడే పరిష్కారం చూపడం, పెద్దగా ఉంటే రిఫర్ చేయడం వంటివి చేయడం జరుగుతుందని డిఎంహెచ్ఓ సుజాత వివరించారు. దీనితోపాటు కలెక్టరేట్లో చిన్నపిల్లల కోసం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా క్రెష్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్, వయో వృద్ధుల శాఖ డైరెక్టర్ శైలజా డిఎంహెచ్ సుజాత, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మెడికల్ ఆఫీసర్ లు, స్పెషలిస్ట్ డాక్టర్ లు, ఆర్ బి ఎస్ కే టీమ్, డిఎంహెచ్ఓ సిబ్బంది మరియు పాల్గొన్నారు.



## గ్రామీణ విద్యార్థులకు క్రీడా శిక్షణ

**కొడిమ్యాలలో ఉచిత బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం ప్రారంభం..**

**యువ ఛాంపియన్ల తయారే లక్ష్యం:**

**సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి**

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ఉచిత వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం ఉత్సాహంగా ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా యువజన, క్రీడల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త క్రీడా విధానంలో భాగంగా యువతలో ప్రతిభను వెలికితీసి భారత స్థాయి ఛాంపియన్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. పట్టణాలకు మాత్రమే పరిమితమైన బ్యాడ్మింటన్ వంటి క్రీడలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ విద్యార్థులు సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. శిక్షణ అందిస్తున్న ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్యను ఆయన అభినందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కాసేపు బ్యాడ్మింటన్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య గౌడ్ శిబిరంలో పాల్గొనే విద్యార్థులకు ప్రతిరోజూ అరటిపండ్లు అందిస్తానని తెలుపగా, సీనియర్ క్రీడాకారుడు కృష్ణంరాజు తాగునీటిని అందించనున్నట్లు తెలిపారు. శిబిర నిర్వాహకుడు బూట్ల రాజమల్లయ్య మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం రెండేసి గంటల పాటు శిక్షణ అందిస్తామని దీని ద్వారా విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రోజూ సుమారు 25 మంది విద్యార్థులు శిక్షణలో పాల్గొంటున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్, నాయకులు సాయికుమార్, పిడి బీరయ్య, సీనియర్ క్రీడాకారులు ప్రవీణ్, సత్యానంద్, అనిల్, శిక్షకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# హమాలి, జాడు కార్మికుల సంక్షేమానికి కృషి

## మేడే సంబరాల్లో చైర్మన్ కూన గోవర్ధన్



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:** మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఎదుట హమాలి సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు భారీగా పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ హాజరుకాగా, కార్యాలయ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, హమాలి సంఘ నాయకులు కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా హమాలి సంఘ అధ్యక్షుడు కాశిపాక శంకర్ మేడే జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్మికులు ర్యాలీ నిర్వహిస్తూ మేడే నినాదాలతో పట్టణంలో ఐక్యతను చాటారు. ఈ సందర్భంగా చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ, కార్మికుల ఐక్యత ఎంతో ముఖ్యమని, కలిసి కట్టుగా ఉంటే సాధించలేనిది ఏమీ లేదని అన్నారు. హమాలీలు, జాడుదారుల సంక్షేమం కోసం హెల్త్ ఇన్సూరెన్స్, వైద్య సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగినప్పుడు రూ.5 లక్షల బీమా సౌకర్యం అందేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బంగారు కాళ్ల కిషోర్, హమాలి సంఘ అధ్యక్షుడు కాశిపాక శంకర్, జాడు సంఘ అధ్యక్షురాలు ఆకుల ఐలవ్వ, ఏఐటీయూసీ అధ్యక్షుడు ఉస్మాన్, ఏషా వేణి, గణేష్, జక్కం బుబన్న, జిట్టవేణి ఎల్లయ్య, గణపురం సంతోష్, జిల్లా రాజయ్య, సమ్మయ్య, పెద్దగుండ నరసయ్య, లక్ష్మణ్, కడప గౌరు, రేణువ్వ తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గతంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని రైతు సంఘం నాయకులు శుక్రవారం పట్టణంలోని కోర్టు వద్ద డిమాండ్ చేశారు. ఈసందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ.. రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో 2021లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం దాదాపు పదివేల మంది రైతులు రోడ్డు ఎక్కి పోరాటం చేయగా.. అప్పటి తెరాస ప్రభుత్వం మాత్రం పదివేల మంది రైతులలో 30 మంది రైతులపై కక్షకట్టి కుట్రపూరితంగా పోరాటం చేసిన రైతునాయకులపై అక్రమ కేసులు బనాయించి గత ఐదేళ్లుగా కోర్టుల చుట్టూ రైతులను తిప్పుతూ వేధిస్తున్నారని పేర్కొన్నారు. రైతు పండించిన పంటల మద్దతు ధరల కోసం రోడ్డెక్కిన అన్నదాతకు గత ప్రభుత్వం ఇచ్చిన బహుమానం అక్రమ కేసులు బనాయించి మానసిక్షోభ గురిచేయడమేనని, పంటల కొనుగోళ్ల చేతకాక రైతులను ఇబ్బందిపెట్టి కోర్టుల చుట్టూ తిప్పడం మాత్రం చేతనైందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా కాస్త ప్రత్యేక చొరవ చూపి రైతునాయకులపై నమోదైన అక్రమ కేసులను కొట్టివేయాలని కోరారు. కోర్టుకు హాజరైన వారిలో రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, మారు మురళీధర్ రెడ్డి, అల్లూరి మహేందర్ రెడ్డి, కామిరెడ్డి లింగారెడ్డి, మామిడి నారాయణ రెడ్డి, బందెల మల్లన్న, బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఏలేటి శంకర్ రెడ్డి, ఏలేటి మహిపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు.



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** దళారులకు ధాన్యాన్ని అమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మండలంలోని గోధూర్ గ్రామంలో ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ బండి రాజేష్, జువ్వాడి కృష్ణారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతు రైతుల సౌకర్యార్థం కోసం ఎంతో కష్టపడి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు శుద్ధి చేసిన ధాన్యాన్ని మాత్రమే అందించి మద్దతు ధర పొందాలని కోరారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2389, కామన్ గ్రేట్ ధాన్యానికి 2369 మద్దతు ధర ఉంటుందన్నారు. ప్రభుత్వం సన్నబియ్యకు 500 రూపాయలు బోనస్ కూడా అందిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని రైతులు వినియోగించుకోవాలని కోరారు. రైతులు తమ వెంట పాసుబుక్కు, బ్యాంక్ ఖాతా పుస్తకాలు, ఆధార్ కార్డు తీసుకుని వచ్చి పేర్లు నమోదు చేసుకుని వెళ్ళవలసిందిగా ఏపిఎం శంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్, శ్రీకాంత్, ఐకెపి ఎపిఎం శంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లిలో చలివేంద్రం ప్రారంభం

మల్లాపూర్ ప్రభాత



వేంపల్లి ఉపసర్పంచ్ రొడ్డ హారిక రాజు ఆధ్వర్యంలో చలివేంద్రం శుక్రవారం రోజున ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా మే డే కార్మిక దినోత్సవం పురస్కరించుకొని వేంపల్లి అంబేద్కర్ కూడలి వద్ద శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ప్రజల దాహం తీర్చేందుకు ఈ చలివేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికులకు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగ్గవత్ రాజేందర్ మాజీ జెడ్పిటిసి నానం రాజిరెడ్డి నాయకులు మిట్టపల్లి దివాకర్ రెడ్డి మీనుగు చందు. శంకర్. పోతు శేఖర్. న్యామతాబాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే కార్మిక దినోత్సవం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద కార్మిక సంఘాలతో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యం డి షాకీర్ శుక్రవారం పతాక ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రపంచం అభివృద్ధి దిశలో దూసుకొని పోతుందంటే అది కార్మికుల ఘనతేనని, కార్మికులు లేకుంటే ఏది లేదని రాష్ట్ర కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు సంక్షేమం, విద్య, వైద్యం, పెన్షన్ పతకాలు తీసుకరావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ సెక్రటరీ నవాబ్ ,షేక్ మొహమ్మద్, ముజాహిద్, జమాల్, వెల్లుల్ల ఆటో యూనియన్ అధ్యక్షుడు జకీర్, సైఫ్ అలీ, పోచయ్య, సదుల్ల, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# పట్టణ పరిశుభ్రతలో కార్మికుల సేవలు అభినందనీయం




**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం, మేడే సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలో మున్సిపల్ కార్మికులు మేడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే జెండాను ఆవిష్కరించి కార్మికుల ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి హాజరై జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో మున్సిపల్ కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఎండ, వానలను లెక్క చేయకుండా కష్టపడే కార్మికుల కృషి వల్లే పట్టణం పరిశుభ్రంగా నిలుస్తుందని అన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం మున్సిపాలిటీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ప్రతి కార్మికుడికి మేడే శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు, స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది ముజీబ్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# పరస్పర సహకారంతో ముందుకు వెళదాం

జూనియర్ సివిల్ జడ్జి మాధవి.




**మెట్‌పల్లి కల్చరల్, ప్రభాత వార్త:** కేసుల పరిష్కారంలో పరస్పర సహకారంతో ముందుకు వెళదాం అని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వి. మాధవి అన్నారు. మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని కోర్టు ఆవరనలో శుక్రవారం ఏర్పాటు చేసిన న్యాయవాదులతో పరిచయ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి మాధవి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బార్ అండ్ బెంచ్ రిలేషన్ షిప్ పెంచుకోవడానికి తనవంతు పూర్తి సహకారం ఉంటుందని, పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం న్యాయవాదులు సహకరించాలని ఆమె కోరారు. ఈకార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, సీనియర్ న్యాయవాదులు రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, కొండా ప్రవీణ్ కుమార్, సోమ భూమేశ్వర్, కోటగిరి వెంకటస్వామి, బర్ల లక్ష్మణ్, ఎండీ వలీయొద్దీన్, కంతి మోహన్ రెడ్డి, ఏలేటి నరేందర్ రెడ్డి, పోలకొండ దయాకర్ వర్మ, బద్దం లక్ష్మా రెడ్డి, పుప్పాల భానుమూర్తి, ఒజ్జెల శ్రీనివాస్, వేముల సునీల్, కటుకం వేణుగోపాల్, తోగిటి రాజశేఖర్, పుప్పాల లింబాద్రి, జేడి సుధాకర్, తెడ్డు ఆనంద్, రాంపల్లి జగన్, నీరటి రమణ, కోటగిరి చైతన్య, మాలేపు సంధ్యా రాణి, పురుషోత్తం, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ఉపాధి హామీ పథకం కూలీలకు సర్పంచ్ చిట్యాల రాజాన్నా ఉప సర్పంచ్ కసాడి తిరుపతి తో కలిసి శుక్రవారం మజ్జిగ ప్యాకెట్ లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ రాజారామ్ ఉపాధి పనులు పరిశీలన చేసి, కూలీలకు వేసవి కాలం ఎండ తీవ్రత గురించి అవగాహన కల్పించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు, అలాగే కూలీలకు తాగు నీరు సౌకర్యంఏర్పాటు చేసి, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ శేఖర్, నాయకులు పుర(జాన) దశరథం, లక్కం మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంతో ఉపాధి అవకాశాలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంతో మజీద్ అవసరాలు తీర్చడమే కాకుండా స్థిరమైన ఆదాయం ఏర్పడి స్థానికులకు ఉపాధి అవకాశాలు కలుగనున్నట్లు రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని జామా మస్జిద్ ఆవరణలో రూ. 90 లక్షలతో నిర్మించ తలపెట్టిన షాపింగ్ కాంప్లెక్స్ కు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మస్జిద్ అనేది కేవలం ప్రార్థన స్థలం మాత్రమే కాకుండా, సామాజిక మరియు మతపరమైన కార్యక్రమాల కేంద్రంగా కూడా ఉంటుందని అన్నారు. మస్జిద్ అవసరాలను తీర్చడానికి స్థిరమైన ఆదాయం చాలా అవసరమని, అందుకే కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. కాంప్లెక్స్ నిర్మాణం ద్వారా మస్జిద్ సంబంధించిన ఖర్చులు, నిర్వహణ మరియు ఇతర సేవా కార్యక్రమాలకు ఉపయోగపడి నిరంతర ఆదాయం లభిస్తుందని వివరించారు. కాంప్లెక్స్ నిర్మాణానికి గాను వక్ఫ్ బోర్డు నుండి రూ.50 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నిధుల మంజూరు కి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మైనారిటీ వ్యవహారాల మంత్రి అజారుద్దీన్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారం



లేకుండా ఇలాంటి అభివృద్ధి పనులు సాధ్యం కావని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి కట్టుబడి ఉందని, వక్ఫ్ ఆస్తులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా మత సంస్థలను బలోపేతం చేయడంతో పాటు సమాజ ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి ప్రాజెక్టులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడతాయని వెల్లడించారు. ఆరు నెలల లోపు నిర్మాణపు పనులు పూర్తికానునట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ నాయకులు మహ్మద్ మహబూబ్ అలీ, సయ్యద్ గాజీద్దీన్ జుబేర్, మహ్మద్ యాహ్యా అస్లం, హమీదుద్దీన్ ఖాలిద్, సయ్యద్ నజ్ముద్దీన్, మహ్మద్ వకీల్ మోలవి (కామారెడ్డి), సయ్యద్ అసఫ్ అలీ సాదాత్, సయ్యద్ హాషిమీ యాసిన్ హుస్సేన్, మహ్మద్ షోయబ్, మహ్మద్ తాహిర్, మహ్మద్ రహీముద్దీన్, మహ్మద్ అజ్మొద్దీన్, మహ్మద్ ఆమిర్, మహ్మద్ అర్మాన్, మహ్మద్ తురాబ్ (స్ట్రక్చర్ ఇంజనీర్) తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త

## ఘనంగా అంతర్జాతీయ కార్మిక దిన వేడుకలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోని పలు గ్రామాలలో కార్మికులు అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.సందర్భంగా హమాలీ కార్మిక నాయకులు జెండా ఆవిష్కరించారు. మండలములోని పొత్తూరు గ్రామంలో బీజేపీ నాయకులు గుంటి మహేష్ హమాలీలకు తువ్వాలలు అందించారు.పెద్దలింగాపూర్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్సయ్య పాల్గొని మాట్లాడుతు ఉత్పత్తి రంగంలో భాగమై దేశ సంపదను సృష్టిస్తున్న కార్మికుల రెక్కల కష్టం,వారి త్యాగాలు అమూల్యమైనవని కొనియాడారు. చారిత్రాత్మక మే డే స్ఫూర్తితో సబ్బండ కులాల,కర్షక,కార్మికుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను, ఆదర్శవంతమైన పారిశ్రామిక విధానాలను అమలు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటిసిలు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గరుడ సేవా మహోత్సవం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గోవింద నామస్మరణ మార్మోగింది. గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి గరుడ సేవా మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. తొమ్మిది రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయం నుండి బయలుదేరిన స్వామివారిని గరుడసేవపై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో గరుడ సేవా మహోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగళహారతులు కట్న కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ఛైర్మన్ నాగపురి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షి స్తున్నారు. గ్రామంలో పలు దుకాణాలు వెలిసి జాతర సందడి నెలకొంది. శనివారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం జరగనుంది

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సభలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈ నెల 2 వ తేదీన శనివారం జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ స్థాయి సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 2 వ తేదీన శనివారం నియోజకవర్గ స్థాయి సభల నిర్వహణపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం సమీక్షి ంచారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సభను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరు గ్యారంటీలు. వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలతో కరపత్రం రూపొందించాలని, దానిని కార్యక్రమంలో అందజేయాలని తెలిపారు. మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, వివిధ పథకాల లబ్ధిదారులను ఆహ్వానించాలని ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.సభలు తెలంగాణ రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) స్వాగతోపన్యాసం, పరిచయం అలాగే సీఎం గారి సందేశం వినిపించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలు వివరాలు, సాధించిన విజయాలపై శాఖల ద్వారా సమాచారం ఇవ్వాలని, లబ్ధిదారుల పేర్లను చదవాలని, లబ్ధిదారుల అభిప్రాయాలు, అనుభవాలు చెప్పాలని తెలిపారు. ఇప్పటి దాకా అమలు చేస్తున్న వాటిపై చర్చించాలని, భవిష్యత్లో చేపట్టనున్న పనులపై తీర్మానాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఆర్డీఓ గీత, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దీన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ ్మరాజం, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ విద్యార్థులకు నజరానా

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోని రేపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేవతి దేవి శుక్రవారం నగదు ప్రోత్సాహకం అందజేశారు.జిల్లాలో స్థాయిలో 587/600 మార్కులు సాధించిన బి.వర్షిణి కి 10 వేల రూపాయల నగదు అందించారు.అంతే కాకుండా పాఠశాలలో 500 మార్కులకు పైగా సాధించిన మరో నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 5వేల రూపాయలు ప్రోత్సాహక బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ యం.లీలా,తాల్లళ్లపల్లె సర్పంచ్ కనకరాజు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా 140 వ మే డే వేడుకలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

సిరిసిల్ల పట్టణంలో శాంతినగర్ చౌరస్తాలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రైతు కూలి సంఘం నాయకులు సోమిశెట్టి దశరథం ఆధ్వర్యంలో శనివారం మే డే సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నుండి పాత బస్టాండ్ మీదుగా శాంతినగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్ మే డే జెండాను ఆవిష్కరించారు . సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం అమెరికా లోని చికాగో నగరంలో కార్మిక వర్గాల పోరాటంలో భాగంగా పోరాట ర్యాలీపై తుపాకి గుండ్ల వర్షం కురిపించడం జరిగింది ఆ కార్మిక రక్తముల నుండి పుట్టిందే ఎర్రజెండా 8 గంటల పని దినం కావాలనే నాడు చేసిన పోరాట ఫలితమే అన్నారు. కార్మికులు ఉద్యోగాలు వివిధ రంగాలకు చెందిన ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు 8 గంటల పని దినము చేస్తున్నారంటే ఎర్రజెండ ఫలితమే అన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## రైతులు రోడ్డుపై వరి ధాన్యాన్ని ఆర పోయరాదు.



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములో ఉన్న రైతులు పండించిన వరి ధాన్యాన్ని రోడ్లపై ఆర పోయకూడదని స్థానిక ఎస్ ఐ అశోక్ తెలిపారు.మండములోని కంది కట్కూరు,పొత్తూరు గ్రామాల రైతులు రోడ్లకు ఇరు ప్రక్కల ఆర బోసిన వరి ధాన్యాన్ని శుక్రవారం పరిశీలించారు.ధాన్యం ఆర బోయడమే కాకుండా రోడ్డుపై పెద్ద బండ రాళ్లు వేయడముతో వాహన దారులకు ఇబ్బందులు ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.ధాన్యం రాసులపై నల్లని టార్పాలిన్ లు కప్పడముతో రాత్రిళ్ళు వాహన దారులు ఎక్కవ ప్రమాదానికి గురి అవుతున్నట్లు పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సూచించిన ప్రదేశములోనే ధాన్యాన్ని ఆరబోయాలని ఎస్ ఐ రైతులను కోరారు.

## పేదల కల సాకరానికి ప్రభుత్వం చేయూత.

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.తంగళ్లపల్లి మండల కేంద్రంలో నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.నూతన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించిన లబ్ధిదారులకు కెకే మహేందర్ రెడ్డి చిరు కానుక నూతన పట్టు వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని మాట్లాడుతూ రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణి కార్యక్రమంలో అర్హులందరికీ ఇండ్ల పంపిణి చేయనున్నట్లు పేర్కొన్నారు.నిరుపేదల స్వంతింటి కలను నిజం చేయడమే లక్ష ్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కెకే మహేందర్ రెడ్డిలకు లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర లక్ష్మీ ్మరాజం, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,మండల కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి,పెద్దూరు తిరుపతి,పొన్నాల పరశురాములు,గుగ్గిల శ్రీకాంత్ ల,మిరాల శ్రీనివాస్ యాదవ్,కొత్త రవి గౌడ్,ఎగుర్ల ప్రశాంత్,వాసు, పరశురాములు,పయ్యావుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీకి ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్య పరిష్కరించాం

**గత ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించలేదు**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులు అండగా నిలవాలి**

**రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ఆర్టీసీ కి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉన్నదని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన ఆర్టీసీ కార్మికులు స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అనేక అవస్థలు పడ్డారని, కార్మికులు సమ్మె చేస్తే డిస్మిస్ చేస్తానని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హెచ్చరించారని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకల్లో భాగంగా శుక్రవారం జగిత్యాల జిల్లాలోని ఆర్టీసీ బస్ డిపోలో నిర్వహించిన మే డే వేడుకల్లో మంత్రి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల సింగరేణి కార్మికుల పోరాట ప్రతిమ మరువలేనిదని మంత్రి అన్నారు. నాడు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వం కనీసం చర్చలకు ఆహ్వానించలేదని మంత్రి అన్నారు.ప్రజలు మార్పు కోరుకున్న ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే కేవలం మూడు రోజుల్లోనే కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించామని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఐదుగురు మంత్రులు 24 సంఘాల ప్రతినిధులతో చర్చించి సమ్మెకు ముగింపు పలికామని మంత్రి తెలిపారు.కార్మికుల న్యాయమైన పరిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులు అండగా నిలవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కార్మిక సోదరులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల ఆర్ టి సి కార్మి కుల సంఘం గౌరవ అధ్యక్షులు శంకర్ తోపాటు ఆర్టీసీ కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ ప్రభుత్వంలో**

**కార్మికులకు ప్రత్యేక గుర్తింపు**

**కార్మికులం గౌరవించి సన్మానాలు**

**బాలల భరోసా ప్రభుత్వ లక్ష్యం**

**కార్మికుల సంక్షేమానికి**

**కట్టుబడి ఉన్నాం**

**డ్రగ్స్ రహిత తెలంగాణ**

**ముఖ్యమంత్రి లక్ష్యం..**

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి**

**అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

కార్మికుల సంక్షేమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,బాలల సంరక్షణ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఆరేళ్లలోపు పిల్లలు అంగవైకల్యానికి గురికాకుండా చూడాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఖీబాల భరోసాఖీ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం ఖీమేఖీ డే వేడుకలతో పాటు బాల భరోసా కార్యక్రమం మరియు నశముక్త్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుంచి ఆరేళ్ల వయసు వచ్చే వరకు చిన్నారులు వివిధ రకాల వ్యాధుల బారిన పడి అంగవైకల్యానికి గురవుతున్నారని, తెలంగాణ సమాజానికి భవిష్యత్తులో సిబ్బంది జరుగుతుందని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఖీబాల భరోసాఖీ అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సున్నా నుండి ఆరు ఏళ్ల వయసున్న చిన్నారులను వివిధ రకాల పరీక్షలు చేసి లోపాలు ఉంటే మెడికల్ ట్రీట్మెంట్ అందించి ఎలాంటి వైకల్యం రాకుండా చూడడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 18 లక్షల మంది చిన్నారులకు వైద్య



పరీక్షలు నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో పలువురికి లోపాలను గుర్తించామని మంత్రి తెలిపారు. వీరికి వైద్యం అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు. స్థానికంగా వైద్యం అందుబాటులో లేకుంటే హైదరాబాద్ లో చికిత్సలు అందిస్తామని మంత్రి తెలిపారు. మేడే సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పక్షాన నిలిచి పనిచేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా ఇటీవల ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే కేవలం మూడు రోజుల్లోనే సమస్యకు పరిష్కారం చూపించామని మంత్రి తెలిపారు. కార్మిక శాఖ ద్వారా అందుతున్న పథకాలను జగిత్యాల జిల్లాలోని అసంఘటిత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లాలో టాంకాం ద్వారా శిక్షణ అందించి జగిత్యాల ప్రాంత యువత విదేశాల్లో ఉద్యోగాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులకు మంత్రి సూచించారు. నషా ముక్త్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడానికి పోలీసులు ఇతర అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి తెలిపారు. ఈగల్ టీం పేరుతో ఒక ఐపీఎస్ అధికారిని నియమించి డ్రగ్స్ నిర్మూలనకు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి తెలిపారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. మంత్రి పర్యటన సందర్భంగా కలెక్టరేట్ లో మహిళ స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల స్టాల్స్ ను ఏర్పాటు చేయగా మంత్రి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. పలువురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, స్కూటీలు, ఈ ఆటో రిక్షాలను మంత్రి అందజేశారు.రాష్ట్ర వికలాంగుల సంక్షేమం శాఖ సెక్రటరీ అనిత రామచంద్రన్ మాట్లాడుతూ గతంలో ఏనాడు లేనివిధంగా దివ్యాంగులకు పరికరాల కొనుగోలు కు రూ. 50 కోట్లు వరకు కేటాయించిందని అన్నారు. ఇందులో జగిత్యాల జిల్లాకు కోటి రూపాయలకు పైగా కేటాయించినట్లు అనిత రామచంద్రన్ వివరించారు. పలువురు యువతులు ఆన్లైన్ మోసాల బరిన పడి సోషల్ మీడియాలో పరిచయమైన వ్యక్తుల చేతిలో మోసపోతున్నారని అనిత రామచంద్రన్ అన్నారు. తెలంగాణలో ఇటీవల పెరిగిన టీనేజ్ ప్రెగ్నెన్సీలు ఆందోళన కలిగిస్తున్నాయని యువతులు ఆన్లైన్ మోసాల బారిన పడకుండ జీవిత లక్ష్యాల వైపు దృష్టి మళ్లించాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఇప్పటికి 80 శాతం భవనాలు పూర్తయ్యాయని అన్నారు. రాష్ట్ర వికలాంగుల సంక్షేమం శాఖ డైరెక్టర్ శైలజా మాట్లాడుతూ 5ఏళ్ల లోపు పిల్లలకు వచ్చే వ్యాధులను ముందుగా గుర్తించడం వల్ల వారు భవిష్యత్తులో దివ్యాంగులుగా మారే అవకాశం లేకుండా పోతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రంలో 18 మంది లక్షల మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించిన శైలజా తెలిపారు. అయితే పరీక్షలు వైద్య పరీక్షలు పూర్తయిన పిల్లలకు తొలిసారిగా జగిత్యాలలో మెడికల్ ట్రీట్మెంట్ జగిత్యాల నుండి ప్రారంభిస్తున్నామని శైలజా వివరించారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అంతేకాకుండా బాల కార్మికులకు అన్ని రకాల విద్యా తోపాటు వారి సంరక్షణ కూడా చూసుకోవడం జరుగుతుందన్నారు. యువత మరోకదిరవ్యాల మత్తులో పడకూడదని జీవితాలను పాడు చేసుకోవద్దని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ కార్మికులు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అంతేకాకుండా వృద్ధులు వికలాంగులు ప్రభుత్వం అనేక ప్రోత్సాహాలు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు యువత పెడదారిన పడకుండా విద్య ఆటలలో వారికి ఇష్టమైన రంగంపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ అందించే సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకుంటూ యువత పెడదారిన పడకుండా డ్రగ్స్ మత్తు పదార్థాల వైపు వెళ్ళవద్దని విద్యతో పాటు క్రీడలు వర్తిస్తమైన రంగంపై దృష్టి పెట్టి కష్టపడి విజయం సాధించాలని పేర్కొన్నారుకార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, వివిధ శాఖల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌కు డిఎస్పీ గా పదోన్నతి

**పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా పోలీస్ శాఖలో డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డీఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన శ్రీనివాస్ గారిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అన్నారు. పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలసి ఉంటుందని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.

# సురభి గోశాలలో వైభవంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లిలోని సురభి గోశాలలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో 11 మంది దంపతులు పాల్గొని,ఒకే సంకల్పంతో వ్రతాన్ని ఆచరించారు.మొదట గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం శ్రీకృష్ణ పరమాత్ముని సన్నిధిలో భక్తి పరవశంతో వ్రత ప్రక్రియను పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో గోశాల అధ్యక్షులు డాక్టర్ తరగా రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు మంచాల జగన్,కార్యదర్శి బందారి కమలాకర్ రావు,కోశాధికారి జలగం జలేందర్ రావు,సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, సభ్యులు ఈశ్వరయ్య,కోటగిరి రాజేశ్వర్, అలిమిళ్ళ ఉష కిరణ్,శ్రీనివాస్ ఇతర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.విచ్చేసిన భక్తులందరికీ నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు.ఇలాంటి పుణ్యకార్యాలు సమాజాన్ని ఏకం చేస్తాయని, మన సంస్కృతిని నిలబెట్టి మనలోని దైవత్వాన్ని వెలికితీస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ పవిత్ర వ్రత కార్యక్రమం ప్రతి పౌర్ణమి రోజున నిరంతరం నిర్వహించబడుతుందని, భక్తులందరూ ఈ దైవిక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పాల్గొన్న భక్తులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ,శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

# పాముకాటు బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామానికి చెందిన పోతుగంటి గోపాల్ అనే వ్యక్తి ఇటీవల పాముకాటుకు గురయ్యారు.ప్రస్తుతం ఆయన జగిత్యాల పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు.గోపాల్ ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకొని,మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యులకు సూచించారు.బాధితుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.ఎమ్మెల్యే వెంట నాయకులు బాల ముకుందం,సమిండ్ల శ్రీనివాస్,శాంతపు రావు తదితరులు ఉన్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి శతటోత్సవం..

మానకొండూరు, ప్రభాతవార్త :

శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం శతటోత్సవం( బండ్లు తిరుగుట) కార్యక్రమం వైభవంగా జరిగింది. ముందుగా మానకొండూరు కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు



జీవి రామకృష్ణారావు శత టోత్సవ కార్యక్రమాన్ని ప్రతి ఏటా ఆనవాయితీగా తమ ఇంటి నుండి మొదటగా ప్రారంభించే అదృష్టాన్ని దేవుడు కల్పించాడన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస చారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

### కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించే నియోజకవర్గస్థాయి కార్యక్రమాలను అధికారులంతా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జరిగే నియోజకవర్గస్థాయి సమావేశాలు ధాన్యం కొనుగోలు..నీట్ పరీక్ష ఏర్పాట్లు.. రైతు వారం విజయవంతంపై కలెక్టర్ జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు.




ఆయా కార్యక్రమాలకు సంబంధించి సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శనివారం జరిగే నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు చేపట్టిన వాటిని సమీక్ష నిర్వహించి ప్రజలకు వివరించాలన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. నీడ వసతి తాగునీటి సౌకర్యం ఇతర ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు వెంటనే డబ్బులు అందించాలని పేర్కొన్నారు. ఆదివారం జరగనున్న నీట్ పరీక్ష కు ఏర్పాటు పక్కాగా చేయాలని అన్ని వసతులు కల్పించాలని తెలిపారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాలుగో తేదీ నుంచి ప్రారంభమయ్యే రైతు వారం కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్న నేపథ్యంలో రైతు వారం కార్యక్రమాన్ని ఆదర్శంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి,ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, సిపిఓ రామ్ దత్తారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ్మ, డిఆర్ డి ఓ శ్రీధర్,డిపిఓ జగదీశ్వర్,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఏ హెచ్ టి యు ఆధ్వర్యంలో కూలీలకు అవగాహణ

మానకొండూర్,ప్రభాతవార్త :

మానకొండూరు మండలం అన్నారం గ్రామంలో ఏ హెచ్ టి యు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు ఇన్చార్జ్ ఎస్సై సురేందర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మానవులను అక్రమంగా తరలించడం, సెక్సువల్ అరాస్మెంట్ , భిక్షాటన చేయించడం, పిల్లలతో లేబర్ పనులు చేయించడం, అవయవాల దోపిడీ, చైల్డ్ మ్యారేజ్, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా మే డే వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కార్మికుల దినోత్సవం సందర్భంగా ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్,సిఐటియు ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని



శాతవాహన యూనివర్సిటీలో ముల్కల దేవేందర్ అధ్యక్షతన, బత్తిని రాయ మల్లు జెండాను ఎగురవేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు..ఫార్మసీలో పొన్నం శ్రీనివాస్ జెండా ఎగరవేయడం జరిగిందనీ తెలిపారు.ఎందరో కార్మికులు వారి ప్రాణాలను త్యాగంగా పెట్టి ఎనిమిది గంటల పని విధానాన్ని తీసుకొచ్చారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సలహాదారుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అంజయ్య, దయామని,సిహెచ్ రాజు, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు...

## కార్మిక హక్కుల కోసం పోరాడుదాం.

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాయి కంటి శ్రీనివాస్..

మానకొండూర్, ప్రభాతవార్త :



కార్మిక హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల ంలోని ప్రతి గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో మే డే కార్యక్రమాన్ని కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని లలితాపూర్ గ్రామంలో మే డే కార్మిక అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయకంటి శ్రీనివాస్, మానకొండూరు మార్కెట్ చైర్మన్ మద్రి ఓదె లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయకంటి శ్రీనివాస్ మాట్లాడుతూ 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాలలో కలిసి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మే డే స్ఫూర్తితో ఐక్యంగా హక్కుల కోసం పోరాడలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్పుల్లూరి శారద శ్రీనివాస్, ఉప సర్పంచ్ మద్రి కుమార్, అధ్యక్షులు ఉపాధ్యక్షులు నల్లంగి కొమురయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శి పూలవేణి తిరుపతి, కోశాధికారి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికులకు దుస్తులు నిత్యావసర సరుకులు పంపిణీ

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండల పరిధిలోని వెల్ది గ్రామంలో మే డే అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులు, నిత్యావసర సరుకులను వెల్ది గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్, వార్డు సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తున్నారంటే జిపి కార్మికుల సేవ, వారి కృషి అని కొనియాడారు. జిపి కార్మికుల పట్ల ప్రజలు మర్యాదపూర్వకంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, వార్డు సభ్యులు గుజ్జ ప్రభాకర్, గడమల్ల రేవన్, గ్రామ ఆలయ కమిటీ చైర్మన్ విశ్వనాథ చారి, గ్రామ నాయకులు,జి పి సిబ్బంది పాల్గొన్నారు.






## కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది

### మానకొండూరు సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు..

మానకొండూర్, ప్రభాతవార్త:

కార్మికుల సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మానకొండూరు మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు, వెల్ది గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్ది గ్రామంలో



మే డే( అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) కార్యక్రమం సిఐటియు భవన కార్మిక జిల్లా కార్యదర్శి ఇల్లందుల రవీందర్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, గ్రామ ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్, దేవాలయ కమిటీ చైర్మన్ విశ్వనాథ చారి, బాపు రావు పాల్గొన్నారు. మే డే సందర్భంగా గ్రామపం చాయతీ కార్మికులకు చేతి గ్లౌజులను ఇల్లందుల రవి అందజేశారు. ముందుగా సిఐటియు గ్రామ శాఖ నూతన కమిటీ నియామకం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షుడిగా గడమల్ల సుమన్, కన్వీనర్ పోచంపల్లి సంపత్, ఉపాధ్యక్షుడు రుద్రవరం సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి పినమల్ల లక్ష్మయ్య, క్యాషియర్ చింతల ఓంకార్, సహాయ కార్యదర్శి పినమల్ల సుమన్ ను ఏకగ్రీవంగా నియమించినట్లు సిఐటియు జిల్లా భవన కార్మిక కార్యదర్శి ఇల్లందుల రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి..

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండల పరిధిలోని రంగపేట గ్రామానికి చెందిన



ముదుగంటి మంజుల జీవన్ రెడ్డి కూతురు, గట్టు దిద్దనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పెంచాల వసంత రాజయ్య కూతురు వివాహ వేడుకలు కరీంనగర్లోని ఓ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగింది. మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మద్రి రాజిరెడ్డి, నాగిరెడ్డి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

జమ్మికుంటలో హమాలీ, దాడ్వాయి, అర్థిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, మున్సిపల్ చైర్మన్ మొలుగూరి ప్రశాంత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మార్కెట్ ఆవరణలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హమాలి సంఘం కార్యాలయం ముందు ఎర్రబెల్లి రాజేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కందాల తిరుపతి, దేవస్థానం డైరెక్టర్ మారుతి రామ్ రెడ్డి, అశోక్, కొడాలి రవి మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల భారీ ర్యాలీ...జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపల్ కార్మికులు మే డే సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం సాధించుకున్న రోజున మే డే గా నిర్వహించుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు సంజీవ్, రవి, రాజేష్, సంపత్, మహేష్, రాజేశ్వరి, శంకర్, వెంకటేష్ లతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.



## చికాగో అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలి...

### సిపిఎం మండల కార్యదర్శి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త :**

అమెరికాలోని చికాగో నగరంలో 140 సంవత్సరాల క్రితం జరిగినటువంటి కార్మికుల సమస్యలపై 8 గంటల పని విధానం అమలు చేయాలని కార్మికులందరూ శాంతియుతంగా నిర్వహిస్తున్న సభపై పోలీసులు విరుచుకుపడి కాల్పులు జరిపి ఆరుగురు కార్మికులను పొట్టన పెట్టుకున్నారు. ఆ పోరాటంలో అమరులైన కార్మికుల స్ఫూర్తితో మేడే ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని అదే స్ఫూర్తితో ఇక్కడ కూడా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు చేసి ప్రజా ఉద్యమాలు నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సి.పి. ఎం మండల కార్యదర్శి చెల్పూరి రాము అన్నారు. శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో మే డే ఉత్సవాల సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం రాము మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నయా ఉదార విధానాలతో కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని దీనికి నిదర్శనమే 29 కోడ్ లుగా ఉన్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చారని ఈ యొక్క లేబర్ కోడ్ లు కార్మికులను శ్రమ దోపిడీ చేసి కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలికే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. దేశంలోని కార్మికులందరికీ సమాన వేతనాలు అమలు చేసి ఇప్పుడున్న ధరలకు జీతాలు పెంచాలని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తుందని ఇక్కడ కూడా కార్మికుల యొక్క చట్టాలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దేశంలో కార్మికులందరికీ వారి యొక్క పనిపై చట్టబద్ధత లేదని చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రతి ఒక్క రంగంలో కార్మికులే నష్టపోతున్నారని కావున కార్మికులందరూ హక్కుల కోసం మే డే స్ఫూర్తితో పోరాడాలని పేర్కొన్నారు. వంతడుపుల, మల్యాల, శ్రీరాములపల్లి, సీతంపేట, సిరిసేడు, ఇల్లంతకుంట, సిఐటియు జెండా ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో కొత్తూరు మల్లయ్య, తిప్పరపోయిన శ్రీకాంత్, జముఖం వెంకన్న, గురుకుల కట్ట స్వామి, రావుల ఎల్లయ్య, సారయ్య, శ్రీనివాస్ తిరుపతి, రమేష్, శీను, సంపత్, లక్ష్మయ్య, కొమరయ్య, రవీందర్, అశోక్, ఐలయ్య, జంపయ్య, రాజు, అనిల్, మొగిలి కిరణ్, పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సధానందం ఆధ్వర్యంలో మేడే ర్యాలీ

### కార్మికుల హక్కుల కోసం స్వరం విప్పిన చైర్మన్ స్వప్న సదానందం

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరు స్వప్న సదానంద ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం (మే డే) సందర్భంగా జమ్మికుంటలో నిర్వహించిన ర్యాలీ కార్మిక హక్కులపై గట్టిగా స్వరం వినిపించింది. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె కార్మిక చట్టాల అమలుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ – దేశంలో కార్మికుల కోసం ఎన్నో చట్టాలు ఉన్నా, అవి పుస్తకాలకే పరిమితమవుతున్నాయి. కనీస వేతనాలు, పని గంటలు, భద్రతా ప్రమాణాలు అన్నీ కేవలం కాగితాలపైనే ఉంటున్నాయి. కార్మికులు ఇప్పటికీ అన్యాయానికి గురవుతున్నారు. ఎనిమిది గంటల పనిదినం అనే హక్కు కోసం పూర్వం కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడారు. కానీ నేటికీ అనేక చోట్ల 10 నుండి 12 గంటలు పని చేయిస్తున్నారు. ఇది పూర్తిగా చట్ట విరుద్ధం" అని ఘాటుగా విమర్శించారు. పెత్తందారుల దౌర్జన్యాలను అరికట్టడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని, కార్మిక చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాపాడటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కార్మికుల కోసం ఎనలేని కృషి చేస్తుందని గత ప్రభుత్వాలలో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల కోసం సరైన వేతనం, సామాజిక భద్రత, ఆరోగ్య సదుపాయాలు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తుందని ఆమె స్పష్టం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు, అన్ ఆర్గనైజ్డ్ రంగంలో పనిచేసే కార్మికుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని, వారికోసం ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. జమ్మికుంట పాత మార్కెట్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ గాంధీ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. మార్కెట్‌కు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ కార్మిక హక్కుల కోసం తమ ఐక్యతను చాటారు. మే డే స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ఆర్థి దారుల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు. హమాలీ సంఘం అధ్యక్షులు సంబమూర్తి మున్సిపల్ కౌన్సిలర్లు మార్కెట్ డైరెక్టర్లు మార్కెట్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది దాడువాయిలు మహిళా కార్మికులు తదితర కార్మికులు పాల్గొన్నారు



## ఘనంగా కార్మిక దినోత్సవం...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త**

;ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలను జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం కార్మిక సంఘాలు ఘనంగా జరుపుకున్నాయి. "శ్రమేవ జయతే" అనే నినాదంతో కార్మికులు తమ ఐక్యతను చాటుకున్నారు. జమ్మికుంట పట్టణంతో పాటు పలు గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు, సభలు నిర్వహించి కార్మిక హక్కుల పరిరక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. మడిపల్లి గ్రామంలో మేడే దినోత్సవం సందర్భంగా హమాలీ,తాపీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తాపీ సంఘం అధ్యక్షుడు బండారి సారయ్య జెండా ఆవిష్కరించారు. తాపీ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమలవెంకటేష్, ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్ వార్డు సభ్యులు, సంఘ నాయకులు హాజరయ్యారు. ముందుగా నాయకులు టెంకాయలు కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తాపీ సంఘం అధ్యక్షుడు బండారి సారయ్య కార్మిక పతాకాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "చికాగో అమరవీరుల త్యాగఫలమే నేటి ఎనిమిది గంటల పనిదినం అని అన్నారు. శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం దక్కాలంటే సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. కార్మికుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాలని, వారి జీవితాల్లో వెలుగులు నింపేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమలవెంకటేష్, ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్, పాలకవర్గ సభ్యులు తాపీ సంఘం అధ్యక్షుడు బండారి సారయ్య, అమాలి సంఘం నాయకులు, కార్మిక సంఘాలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## మండలములో ఘనంగా మే డే ఉత్సవాలు...

### ఎల్బాకలో జెండా ఎగురవేసిన హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు.

**వీణ వంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రం తో పాటు మండలములోని పోతిరెడ్డి పల్లి, రెడ్డి పల్లి, ఘనముక్కుల తదితర గ్రామాల్లో ఎ ఐ టి యు సి, సి ఐ టి యు ఆధ్వర్యముల ఆయా సంఘాల అధ్యక్షులు శుక్రవారం ఎర్ర జెండాలను ఎగురవేశారు. కాగా ఎలాబాక గ్రామము లో జిల్లా హమాలీ యూనియన్ అధ్యక్షుడు పిల్లి రవియాదవ్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రవి



యాదవ్ మాట్లాడుతూ హద్దులు లేని శ్రమ దోపిడీలో నలిగిన జీవితా లు , చికాగో నగర వీధుల్లో హక్కుల పథకాలై కవాతు చేశాయన్నారు. మార్కెట్ సాక్షి గా 8 గంటల పనినీ నెత్తుటి తో లిఖించబడ్డాయన్నారు. ఆ రణ నినాదం ఆ ఒక్క రోజుకే పరిమితం లేదన్నారు. ఏ మార్కెట్ ఘటన ఒక్క రోజు కే పరిమితం కాకుండా, అక్కడ మొదలై ఖండాలను దాటి విశ్వమం తటికి వ్యాపించందన్నారు. కార్మికోద్యమ ప్రస్థానంలో క్రాంతిరేఖగా వెలిగింద న్నారు. ఎనిమిది గంటల పనివిధానం ప్రపంచ కార్మిక వర్గం సాధించిన ప్రాథమిక హక్కుగా స్థిరపడి, వేతనాలకు చట్టబద్ధత కల్పించబడ్డదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ టి యు గ్రామ శాఖ అధ్యక్షుడు ఐలయ్య, సర్పంచ్ నల్లగొని సరోజన రాజారాం, రమణా రెడ్డి, కుమార్, సురేందర్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు

## మేడే వేడుకలు:

### గూడూరులో ఓం సాయి తాపీ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**కమలాపూర్: ప్రభాతవార్త..**

ప్రపంచ కార్మికుల పండుగ మేడేను కమలాపూర్ మండల వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఘనంగా జరుపుకున్నాయి. "శ్రమేవ జయతే" అనే నినాదంతో కార్మికులు తమ ఐక్యతను చాటుకున్నారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు, సభలు నిర్వహించి కార్మిక హక్కుల పరిరక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. గూడూరు గ్రామంలో ఓం సాయి తాపీ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వనజ కళాధర్, వార్డు సభ్యులు, సంఘ నాయకులు హాజరయ్యారు. ముందుగా నాయకులు టెంకాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఓం సాయి తాపీ సంఘం అధ్యక్షుడు గుడెల్లీ రాజు కార్మిక పతాకాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ పాక కుమారస్వామి మాట్లాడుతూ, "చికాగో అమరవీరుల త్యాగఫలమే నేటి ఎనిమిది గంటల పనిదినం. కార్మికుల చెమట చుక్కల విలువను ప్రపంచానికి చాటిన రోజు ఇది. కార్మికులు తమ హక్కుల కోసం నిరంతరం పోరాడాలి. శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం దక్కాలంటే సంఘటితంగా ఉండాలి" అని పిలుపునిచ్చారు. ఓం సాయి తాపీ సంఘం, హమాలీ సంఘాల నాయకులు మాట్లాడుతూ, కార్మిక చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. "కనీస వేతనం, పని భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ లాంటి హక్కులు ప్రతి కార్మికుడికి దక్కాలి. మేడే అంటే కేవలం సెలవు దినం కాదు, మన హక్కుల కోసం మరింతగా పోరాడేందుకు స్ఫూర్తినిచ్చే వేదిక" అని వారు స్పష్టం చేశారు. కార్మికుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాలని, వారి జీవితాల్లో వెలుగులు నింపేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఓం సాయి తాపీ సంఘం అధ్యక్షుడు గుడెల్లీ రాజు, ఉపాధ్యక్షుడు ఉప్పుల తిరుపతి, ప్రధాన కార్యదర్శి చీర సాంబయ్య, కోశాధికారి మామిడిశెట్టి వేణుగోపాల్, సభ్యులు ఉప్పుల రవి, భాష బోయిన మల్లికార్జున్, కుమార స్వామి, వార్డు సభ్యులు పిల్లల రాజు, భయగాని సుమంత్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మాజీ ఉపసర్పంచ్, నాయకులు సాంబయ్య, రవీందం ్,వేణు, కుమారస్వామి, పాల్గొని మేడే శుభాకాంక్షలు తెలిపారు.



# పెద్దపల్లి వార్త

# పది ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రభంజనం







**పెద్దపల్లి,ప్రభాత వార్త:**

మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యార్థులు ఎస్ఎస్ సి 2026 పరీక్షల్లో అద్భుత విజయాన్ని సాధించారు. ఈ సంవత్సరం మొత్తం 69 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 68 మంది ఉత్తీర్ణులై 98.5 శాతం ఫలితాలను నమోదు చేశారు. ఇందులో 16 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించడం విశేషం. 22 మంది 540 పైగా మార్కులు సాధించారు.ముఖ్యంగా శ్రీహర్ష అనే అమ్మాయి 578 మార్కులతో స్కూల్ టాప్ స్కోరర్‌గా నిలిచి ప్రతిభ చాటుకుంది. కె.సాయి నివేదిత (574), యు.సాహితీ(565), వై. పూర్విక (564), ఎన్.రక్షిత(563) లు తర్వాత స్థానాల్లో నిలిచారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బందిని ప్రిన్సిపాల్ మణిదీప్తి అభినందించారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం ఆగదు అని సిపిఐ జిల్లా సెక్రటరీ తాండ్ర సదానందం స్పష్టం చేశారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మే డే వేడుకలను కార్మికులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎర్రజెండాను ఎగురవేసి మాట్లాడారు. మే డే అనేది కేవలం పండుగ మాత్రమే కాదని, ఇది అంతర్జాతీయ కార్మిక వర్గం తమ హక్కుల కోసం జరిపిన గొప్ప పోరాటాల ఫలితమని గుర్తు చేశారు. 19వ శతాబ్దంలో అమెరికాలో కార్మికులు రోజుకు 12 నుండి 16 గంటల పాటు వెట్టిచాకిరి చేయాల్సి వచ్చేదని, ఆ బానిసత్వానికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కోసం కార్మికులు భారీ ఉద్యమాలు చేపట్టారని వివరించారు. 1886 మే 1న




అమెరికాలోని చికాగో నగరంలో వేలాది కార్మికులు సమ్మెకు దిగినప్పుడు, హేమార్కెట్ ఘటనలో పోలీసులు జరిపిన కాల్పుల్లో ఎందరో కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, ఆ బలిదానాలే నేడు కార్మికులు అనుభవిస్తున్న హక్కులకు పునాదులని పేర్కొన్నారు. 1889లో అంతర్జాతీయ కార్మిక సంఘాల సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి సంవత్సరం మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. 8 గంటల పని విధానం, కనీస వేతనం, కార్మిక హక్కులు ఇవన్నీ సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్నవని ఉద్ఘాటించారు. దేశంలోని సమస్త కార్మికులు, కూలీలు, ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు, నిరుద్యోగ యువత ఐక్యంగా ఉండి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సెక్రటరీ కాదారి సునీల్, సిపిఐ మండల సెక్రటరీ పూసాల రమేష్, పట్టణ సెక్రటరీ కల్లేపల్లి నవీన్, మండల సహాయ సెక్రటరీ ఆరెపల్లి మానస్ కుమార్, ప్లంబింగ్ యూనియన్ ప్రెసిడెంట్ చంద్రగిరి ఉదయ్, ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్యతో పాటు కార్మికులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో శుక్రవారం హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఘనంగా ఆవిష్కరించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ ఎర్రజెండాను ఎగురవేసి మాట్లాడారు. మే డే అనేది కేవలం పండుగ మాత్రమే కాదని, ఇది అంతర్జాతీయ కార్మిక వర్గం తమ హక్కుల కోసం జరిపిన గొప్ప పోరాటాల ఫలితమని గుర్తు చేశారు.19వ శతాబ్దంలో అమెరికాలో కార్మికులు రోజుకు 12 నుండి 16



గంటల పాటు వెట్టిచాకిరి చేయాల్సి వచ్చేదని,ఆ బానిసత్వానికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కోసం కార్మికులు భారీ ఉద్యమాలు చేపట్టారని వివరించారు.1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో వేలాది కార్మికులు సమ్మెకు దిగినప్పుడు,హేమార్కెట్ ఘటనలో పోలీసులు జరిపిన కాల్పుల్లో ఎందరో కార్మికులు ప్రాణాలు కోల్పోయారని,ఆ బలిదానాలే నేడు కార్మికులు అనుభవిస్తున్న హక్కులకు పునాదులని పేర్కొన్నారు.1889లో అంతర్జాతీయ కార్మిక సంఘాల సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి సంవత్సరం మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి,గ్రామ పాలకవర్గం సభ్యులు,గ్రామ ప్రజలు గోడిసెల రవి,తీగల వీరేశం,సంగెం వేణుగోపాల్, మారం మల్లేశం,తీగల అంజయ్య, తీగల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల బలోపేతానికి కనుకుల గ్రామపంచాయతీ సిద్ధం..

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కనుకుల గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలకు సిద్ధమైంది. జూన్ 1 నుంచి ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి విద్యార్థుల నమోదును పెంచాలని నిర్ణయించింది.ఇదిలా ఉండగా, ఇటీవల వెలువడిన ఎస్ఎస్సి ఫలితాల్లో కనుకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారు. 500కు పైగా మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండలంలోని కనుకుల గ్రామపంచాయతీ ఆవరణంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రె కవిత కుమారస్వామి, ఉప సర్పంచ్ వడ్లకొండ వివేక్, కార్యదర్శి రాధ, వార్డు సభ్యుడు మాచర్ల అశోక్ తదితరులు పాల్గొని విద్యార్థులకు



శాలువాలు కప్పి అభినందించారు.ఈ సందర్భంగా గరిగంటి అనుశ్రీ 535 మార్కులతో ప్రథమ స్థానం, కంకణాల తేజస్విని 530 మార్కులతో ద్వితీయ స్థానం, మహమ్మద్ ఖాజా మోహియుద్దీన్ 522 మార్కులతో తృతీయ స్థానం, అనవేని సిరి 515 మార్కులతో నాలుగవ స్థానం సాధించారు. ప్రథమ స్థానం పొందిన విద్యార్థికి రూ.1000, ద్వితీయ,తృతీయ స్థానాల వారికి రూ.500 చొప్పున నగదు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కవిత కుమారస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ఉన్నత విద్యల వైపు ప్రోత్సహించాలని కోరారు.అదేవిధంగా,పాఠశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు వేదిక నిర్మాణానికి సహకరిస్తున్న సాఫ్ట్వేర్ నిపుణుడు ఆది రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, ఉపాధ్యాయులు, పాలకవర్గ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 6న పెద్దపల్లిలో మెగా జాబ్ డ్రైవ్ :కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



ఈ నెల 6న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్ లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిపాలన యంత్రాంగం, టాస్క్, డీఈఈటీ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ జాబ్ డ్రైవ్ లో సుమారు 68 సంస్థలు పాల్గొంటున్నాయని, వీటి ద్వారా 3439 ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. టెలికాం, కమ్యూనికేషన్, కస్టమర్ సపోర్ట్, బీపీఓ, సేల్స్, మార్కెటింగ్, డిజిటల్ సర్వీసెస్, ఫీల్డ్ ఆపరేషన్స్ వంటి విభిన్న రంగాల్లో పోస్టులు భర్తీ చేయనున్నట్లు వివరించారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఫార్మసీ, ఇంజనీరింగ్, ఎంబీఏ అర్హత కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు తమ రెజ్యూమ్‌లతో హాజరు కావాలని, డీఈఈటీ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. యువతకు ఉపాధి కల్పించడం ద్వారా కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని, జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఈ నెల 23లోపు మత్స్యకారులందరూ నమోదు చేసుకోవాలి

**ుపెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

ఈ నెల 23లోపు మత్స్యకారులందరూ నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్‌ఫాం పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా మత్స్యశాఖాధికారి నరేష్ కుమార్ నాయుడు స్పష్టం చేశారు. జిల్లాలోని మత్స్య సహకార సంఘాల్లో సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం ద్వారా మత్స్యశాఖకు సంబంధించి అందే అన్ని రకాల పథకాల లబ్ధి పొందేందుకు ఈ నమోదు ప్రక్రియ అత్యంత కీలకమని పేర్కొన్నారు. కేవలం పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అందుతాయని వెల్లడించారు. నిర్ణీత గడువులోగా నమోదు చేసుకోని సభ్యులకు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పథకం వర్తించదని జిల్లా మత్స్యశాఖాధికారి హెచ్చరించారు. మత్స్యకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని బీమా సౌకర్యంతో పాటు ఇతర ప్రభుత్వ ఫలాలను పొందాలని కోరారు.

# బోదనేతర సిబ్బంది బదిలీలకు ఆన్‌లైన్ దరఖాస్తులు

## జిల్లా విద్యాశాఖాధికారి జి.శారద

## I నుండి 7 వరకు గడువు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

బోదనేతర సిబ్బంది బదిలీలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి శారద ప్రకటించారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సంబంధించి బదిలీల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం మరియు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వుల మేరకు చేపట్టినట్లు తెలిపారు. సిబ్బంది సర్వీస్ వివరాలు, ఖాళీల జాబితాను ఇప్పటికే సంబంధిత పాఠశాలల హెడ్ మాస్టర్లకు పంపించినట్లు పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసి తప్పనిసరి బదిలీకి అర్హులైన సిబ్బంది మే 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి సూచించారు. అభ్యర్థులు మే 8వ తేదీ నుండి 15వ తేదీ వరకు తమ ఆప్షన్లను నమోదు చేసుకోవచ్చని వివరించారు. ప్రత్యేక కేటగిరీ కింద బదిలీ కోరుకునే వారు సంబంధిత ధృవపత్రాలను పెద్దపల్లిలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. జిల్లాలోని బోదనేతర సిబ్బంది అందరూ నిర్ణీత గడువును పాటించి బదిలీ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి శారద ఆ ప్రకటనలో సూచించారు.

చొప్పదండి వార్త



# ఎస్ఎస్సి ఫలితాల్లో మెరిసిన జాతీయ రాష్ట్రస్థాయి క్రీడాకారులు

## ప్రభుత్వ పాఠశాలలకు వన్నె తెస్తున్న విద్యార్థులు

చొప్పదండి,ప్రభాతవార్త:

విద్యా రంగంలో మెరుగైన ఫలితాలు సాధించడం ఒక్కటే విజయానికి మార్గమని భావించే ఈ కాలంలో, క్రీడలతో పాటు చదువులోనూ ప్రతిభ చాటి చదువు క్రీడలు రెంటిలోనూ రాణిస్తున్నారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ చొప్పదండి విద్యార్థులు. క్రమశిక్షణ, పట్టుదల,సమయపాలన ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని నిరూపించారు. బుధవారం వెలువడిన ఎస్ఎస్సి ఫలితాల్లో ఏ.సౌమ్య 555 మార్కులు సాధించి అసోసియేషన్ జూనియర్స్ గేమ్స్ టైక్వాండోలో జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్, ఎస్జీఎఫ్ అండర్ 17 ఇయర్స్ రాష్ట్రస్థాయి క్రీడల్లో బ్రాంచ్ మెడల్ సాధించింది. ఎండి అబ్దుల్ 552 మార్కులు, ఏ అంజలి 528 మార్కులు సాధించగా ఎస్ జి ఎఫ్, అసోసియేషన్ గేమ్స్ లో స్టేట్ లెవెల్ జూనియర్స్ సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొన్నారు. శివాని 523 మార్కులు స్టేట్ లెవెల్ ఎస్ జి ఎఫ్ అండర్ 14 ఇయర్స్ సాఫ్ట్ బాల్ పోటీల్లో బ్రాంచ్ మెడల్ సాధించింది. జి రామ్ చరణ్ 520 మార్కులు సాధించి యస్ జి ఎఫ్ అండర్ 17 ఇయర్స్ స్టేట్ లెవెల్ క్రికెట్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించాడు. శివమణి 523 మార్కులు ఎస్జిఎఫ్ అండర్ 17 ఇయర్స్ సాఫ్ట్ బాల్ స్టేట్ లెవెల్ పోటీలకు ప్రాతినిధ్యం వహించారు. వినయ్ 517 మార్కులు స్టేట్ లెవెల్ ఎస్ జి ఎఫ్ అండర్ 14 ఇయర్స్ వాలీబాల్ పోటీల్లో రాణించాడు.పి కాశీ విశ్వనాథ్ టైక్వాండో అసోసియేషన్ గేమ్స్ లో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నారు. ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో బ్రాంచ్ మెడల్ సాధించాడు వీరి విజయాలు కేవలం వ్యక్తిగత గౌరవమే కాదు, కుటుంబాలకు, పాఠశాలలకు,సమాజానికి గర్వకారణంగా నిలుస్తున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను హెచ్ఎం వి రాజిరెడ్డి,ఉపాధ్యాయులు పద్మ, శారద, సుధారాణి, సమత, పుష్పలత, శ్రీలత, జలీల్,వీరేందర్,షరీఫ్ పాషా,కుమార్,పిడి కృష్ణ అభినందించారు.

# సాయిబాబా ఆలయంలో ఘనంగా పల్లకి సేవ

## గురు పౌర్ణమి వేడుకల్లో మహిళల సందడి

చొప్పదండి,ప్రభాతవార్త:



పట్టణంలోని సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. పౌర్ణమి వేడుకల్లో భాగంగా సాయిబాబా ఆలయంలో పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. పల్లకి సేవలో, గురు పౌర్ణమి వేడుకల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దండే లింగన్న, దూస రాము తోపాటు ఆలయ పూజారి శ్యామ్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కిశోర బాలిక సమ్మర్ క్యాంప్ నిర్వహణ పై శిక్షణ

చొప్పదండి,ప్రభాతవార్త:



స్నేహ (కిశోర బాలిక) కి సమ్మర్ క్యాంపు నిర్వహించడంపై శుక్రవారం చొప్పదండి మండలం స్థాయి కన్వర్జెన్సీ సమావేశం వివిధ శాఖలతో నిర్వహించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ విభాగం, ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సర్ప్ డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో శిక్షణ జరిగింది. ఈ పథకం కు ఆయా శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, ఇతర కార్యక్రమాలపై అధికారులు పూర్తిస్థాయిలో వివరించారు. ఆడోల్ సెంట్స్ బాలికలు ఐడెంటిఫికేషన్, గ్రూప్స్ ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ఫైనాన్స్ తిరుపతి, ఎంపీ ఓ రాజగోపాల్ రెడ్డి, ఎస్సై నరేష్ రెడ్డి, గుమ్లాపూర్ మెడికల్ ఆఫీసర్ అరుణ, మండల విద్యాధికారి జి జ్యోతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధారాణి, ఏపీఎం మట్టెల సంపత్, మండల సమాఖ్య అధ్యక్షురాలు సౌమ్య, సీసీలు, గ్రామ సంఘాల అధ్యక్షులు, వివో ఏలు, ఏఎన్ఎంలు, అంగనవాడి టీచర్స్, సమాఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్యాల/ప్రభాతవామ్మల్యాల



మండల కేంద్రంలో పందిరి రవీందర్ సుజాతలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా, అట్టి ఇంటి నిర్మాణం పూర్తి కావడంతో శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు, అంతేకాకుండా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం సకాలంలో పూర్తి చేసుకున్న లబ్ధిదారుడు పందిరి రవీందర్ సుజాతలకు నూతన వస్త్రాలను అందించి ఆశీర్వదించారు, కార్యక్రమంలో మండ్గలలోని పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# వేసవి తాపం తీవ్రతరం

## మజ్జిగ పంపిణీ చేసిన చేయూత ఫౌండేషన్

చొప్పదండి,ప్రభాతవార్త:



వేసవి తాపం తీవ్రంగా ఉండడంతో రోడ్డుపైకి ప్రజలు రాలేని పరిస్థితి ఏర్పడినప్పటికీ, ప్రజల అవసరాల నిమిత్తం తప్పనిసరిగా రోడ్డుపైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడడంతో కూడళ్ల వద్ద ఏర్పాటు చేసే చలివేంద్రాల ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ గా ఏర్పడిన పలువురు యువకులు అటు దాహార్తిని తీర్చడంతో పాటు, సభ్యులలో వారి జన్మ దినం ల సందర్భంగా మజ్జిగను కూడా పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేసిన స్థలంలోనే మజ్జిగ పంపిణీ చేసి ప్రజల మన్ననలు పొందారు. వీరిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వచ్చి ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, పద్మశాలి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి అనుమాండ్ల సత్యం, జిట్ట కుమార్, చాంద్ పాషా, అనుమండ్ల మహేష్ తోపాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా హనుమాన్ జయంతి సక్సెస్ చేయాలి

## కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతి పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యం

మల్యాల,/ ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న క్షేత్రంలో ఈ నెల 10 నుండి 12 వరకు నిర్వహించనున్న పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆలయ ఈవో అంజనా రెడ్డితో కలిసి ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని, ఆలయంలో జయంతికి వచ్చే దీక్ష స్వాములకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు, ఆలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దినసరి వేతనం 295 నుండి 495 కు పెంచినందుకు ఎండోమెంట్ కమిషనర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, అంతేకాకుండా మరో ఐదు పారిశుద్ధ కార్మికుల పోస్టులను కూడా మంజూరు చేయించామని తెలిపారు, కార్యక్రమంలో ముత్యంపేట సర్పంచ్ ఆదిరెడ్డి మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మల్యాల సీఐ నీలం రవి ఆలయ స్థానాచారి కపిందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ ,ఉప ప్రధానార్చకులు చిరంజీవి, ఏ ఈ ఓ హరిహరనాథ్, సూపరిండెంట్ సునీల్ పాల్గొన్నారు.

# రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలి

## ప్రొఫెసర్ డాక్టర్ స్వాతి

చొప్పదండి,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యచర కార్యచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే పేరుతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా మండలంలోని చొప్పదండి రైతు వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వాతి రైతులకు పలు సూచనలు ఇచ్చారు యూరియా రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని ,మోతాదుకి మించి ఎరువులను వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటుందని, సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులు మొగ్గు చూపాలని తెలియజేశారు. చొప్పదండి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రియదర్శిని మాట్లాడుతూ రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరించి అందరూ భూసార పరీక్షలు చేసుకోవాలని సూచించారు. పంట మార్పిడి చేయాలని, ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యతను దాని లాభాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ ప్రవేశపెట్టిన పథకాలు అందరికీ అందుబాటులో ఉండాలంటే రైతులు కచ్చితంగా రైతు నమోదు(ఫార్మర్ రిజిస్ట్రేషన్) తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని మమత, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య జ్యోత్స్న, కవిత, సాయి ప్రసన్న ,రాజశేఖర్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

## కార్మిక నాయకులు నాగభూషణం

చొప్పదండి,ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని పవర్లు కార్మిక సంఘం జిల్లా నాయకులు మారంపల్లి నాగభూషణం డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం140వ మేడే సందర్భంగా చొప్పదండి పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద హమాలీ సంఘం, మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మిక సంఘం, పవర్లూమ్ కార్మిక సంఘంలు మేడే జెండా ఆవిష్కరణ చేశారు. పలు జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో జిల్లా నాయకులు మారంపల్లి నాగభూషణం మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కట్టు బానిసగా మారే అటువంటి నాలుగు లేబర్ కోడ్స్ చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది. ఈ చట్టాల వల్ల ఉద్యోగ ప్రజా కార్మికుల హక్కులు నిర్వీర్యం అవుతాయని, పని భద్రత కూడా ఉండదని తెలిపారు. సిఐటియు మండల కన్వీనర్ గంగి పెల్లి కుమార్, నాయకులు ఎలిగేటి కృష్ణ హరి, శేఖర్, రవి, రైస్ మిల్ ఆపరేటర్ చంద్రారెడ్డి, ఎం శ్రీ నివాస్, దూస కైలాసపతి, మునిసిపాల్ సంఘం నాయకులు వడ్లూరి అంజయ్య, కళ్లెం ప్రభాకర్ రెడ్డి, శంకరయ్య, లక్ష్మి ్య, పవర్ లూమ్ సంఘం నాయకులు దూస నరసింగం కళ్యాణపు శ్రీనివాస్, సత్యనారాయణ, మల్లేశం, రైతు ఉత్పత్తి సంఘం మేడం పాల్గొన్నారు.

## ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్.జి3 జి.ఎం

రామగిరి ప్రభాతవార్త



ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారాతెలియజేశారు. వారు మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.03 లక్షల టన్నులు అనగా 95 శాతం బొగ్గు ఉత్పత్తి, తో పాటు, కంపనీ డిపార్ట్మెంట్ షావల్స్ కు నిర్దేశించిన 11.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 11.49 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 100 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 5.82 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ ఏప్రిల్ నెలలో ఓ.సి.పి1 గనికి నిర్దేశించిన 0.45 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 0.61 లక్షల టన్నులు అనగా 136 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 2.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.42 లక్షల టన్నులు అనగా 88 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. వేసవి కాలం తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను తూచ తప్పక పాటించాలని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

## శ్రామిక శక్తి అవార్డు అందుకున్న కోట రవీందర్ రెడ్డి

రామగిరి ప్రభాతవార్త



సింగరేణిలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తూ, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ కార్మిక నేతగా గుర్తింపు పొందిన ఆర్ జి త్రీ ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక "శ్రామిక శక్తి అవార్డు"కు ఎంపికయ్యారు. ఈ అవార్డును మేడే సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా రాష్ట్ర కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రామిక శక్తి అవార్డు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ గౌరవానికి కారణమైన రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు , ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ మరియు మినిమమ్ వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు, ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక రంగంలో ఇప్పటివరకు చేసిన పోరాటాలు కార్మికుల సమస్యల పరిష్కారానికి దోహదపడ్డాయని, ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే తనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ఐఎన్‌టీయూసీ కార్యకర్తలు, నాయకులు మరియు అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభం



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రామయ్య పల్లె (బుధవారం పేట) గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్ మరియు మాజీ సర్పంచ్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలు మరియు ప్రయాణికులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బుద్ధార్తి బుచ్చయ్య మాట్లాడుతూ, ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామంలో ప్రతి ఒక్కరికీ తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, కూలీలు, పాదచారులు వేసవిలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రం ఎంతోఉపయోగపడుతుందని అన్నారు. వేసవి కాలంలో దాహార్తి తీర్చేందుకు ఇటువంటి చలివేంద్రాలు అవసరమని, ప్రజలకు సేవ చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, గ్రామస్థులు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి చొప్పరి రాకేష్, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ కార్యాలయం లో ఘనంగా మేడే వేడుకలు




రామగిరి ప్రభాతవార్త

రామగుండం ఆర్ జి త్రీ ఏరియా లోని ఏఐటీయూసీ యూనియన్ కార్యాలయం కెఎల్ మహేంద్ర భవన్ లో బ్రాంచ్ సెక్రటరీ ఎమ్మార్సీ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 1886 చికాగో అమర వీరులను స్మరించుకొని హక్కుల కోసం పోరాడిన కార్మికులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వై వి రావు, సెంట్రల్ సెక్రెటరీ జూపాక రామచందర్, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డిటి రావు, ఏఎల్పి ఫిట్ సెక్రటరీ గంగాధర్, ఓసి టు ఫిట్ సెక్రటరీ సురేష్ ,నానాపరేషన్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్ ఎస్ పిసి ఫిట్ సెక్రెటరీ శ్రీనివాసరాజు మరియు అన్ని గనుల మరియు డిపార్ట్మెంట్ ల యూనియన్ ముఖ్య కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి 51,016 రూ., విరాళం అందజేత



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం పన్నూరు గ్రామంలో గల శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం గ్రామానికి చెందిన గూడెల్లి రాణి రాజేశం దంపతులు 51,016, రూపాయలు విరాళం అందజేశారు. శుక్రవారం ఆలయ ఆవరణలో ఆలయ అభివృద్ధి కొరకు రూపాయలు 51,016 (యాబై ఒక్క వెయ్యి పదహారు రూపాయలు) ఆలయ కమిటీ కి పన్నూరు గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ కమిటీ చైర్మన్ పెరు మండ్ల ప్రసాద్ ,కోశాధికారి ఉడుత ముకుందం కి అంద చేశారు. గుడెల్లి రాజేశం దంపతులకు ఆలయ అభివృద్ధి కోసం తమ వంతుగా విరాళం అందజేసిన సందర్భంగా ఆలయ కమిటీ వారు శాలువాతో ఘనంగా సన్మానించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకుని ఆలయ అభివృద్ధి కోసం మరింత మంది దాతలు ముందుకు వచ్చి శ్రీ అభయాంజనేయ స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పన్నూరు గ్రామ సర్పంచ్ చిందం మహేష్ మాజీ జెడ్పిటిసి మేదర బోయిన శారద కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ అల్లం పద్మా తిరుపతి, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, వార్డు సభ్యులు చేతి సుధాకర్, సల్పాల సదానందం చిందం రమేష్, చేలకల జవహర్, గాజుల భూమయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధంమురళి, మరియుఆలయ కమిటీ సభ్యులు సిద్ధం బన్నీ, పంజాల రాకేష్ గౌడ్, మరియు హనుమాన్ మాలాదారులు పేరుమాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి I లో ఘనంగా మేడే వేడుకలు

రామగిరి ప్రభాతవార్త



రామగుండం ఆర్ జి త్రీ ఓసి పి వన్ సైడ్ ఆఫీసులో మేడే వేడుకలు శుక్రవారం కార్మికులు ఐక్యతగా సంబరాలుచేసుకొని మే డే వేడుకలుఘనంగానిర్వహించారు. ఐఎన్టీయూసీ, ఏఐటియుసి, టిబిజికేఎస్, హెచ్ఎంఎస్, సిఐటియు సహా అన్ని యూనియన్ల నాయకులు ఒకే వేదికపైకి వచ్చి అన్ని యూనియన్ల జెండా గద్దెల వద్ద నాయకులు కలిసి ఎర్రజెండా ఎగురవేసి కార్మిక ఐక్యతను చాటారు. 1886 చికాగో అమరవీరులను స్మరించుకొని హక్కుల కోసం పోరాడిన కార్మికులకు జోహార్లు అర్పించారు. అన్ని యూనియన్లు కలిసి వేడుకలు జరపడం ద్వారా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అనే సందేశాన్ని ఇచ్చారు. ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైవీరావు, డీటీరావు, సాంబయ్య, కట్కూరి శ్రీనివాసరెడ్డి, సయ్యద్ సలీం, చెలమల శ్రీనివాస్, ఎద్దుల కుమార్, బొడిగం మల్లారెడ్డి, ఇస్మాయిల్, రాజేష్, జక్కుల చంద్రయ్య, సాతిని నాగరాజు, నరేష్ కుమార్, బుగ్గాజీ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మంథని పట్టణ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### ప్రభుత్వ భవనాల్లో గాలి, వెలుతురు మెరుగ్గా ఉండాలి

### మంథనిలో విస్తృతంగా పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త :



మంథని పట్టణ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మంథని పట్టణంలో అయన విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరి నదిని సందర్శించిన మంత్రి, నదిలో స్వచ్ఛమైన నీరు ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిదంగా నిర్మాణంలో ఉన్న కొత్త మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించిన మంత్రి, భవన నిర్మాణంలో కొన్ని మార్పులు సూచించారు. ప్రతి గది స్పష్టంగా కనిపించేలా ఉండాలని, సమృద్ధిగా గాలి, వెలుతురు వచ్చే విధంగా నిర్మాణం చేయాలని తెలిపారు. విద్యుత్ వినియోగం సమర్థవంతంగా ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని, ప్రతి గదికి కిటికీలు ఉండాలని సూచించారు. అలాగే నిర్మాణంలో ఉన్న ఎంఆర్వో, ఆర్డీవో, సమగ్ర మండల కార్యాలయ సముదాయాలను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలోని పాత భవనాన్ని ఐటి శాఖకు కేటాయించి పునరుద్ధరణ చేపట్టాలని మంత్రి సూచించారు. మంథనిలోని అయ్యగారి చెరువును సందర్శించిన మంత్రి, బండ్ సుందరీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, రహదారి క్లియర్ చేసే చర్యలు తీసుకోవాలని నీటిపారుదల అధికారులను ఆదేశించారు. అలాగే టాస్క్ కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి, కొన్ని చిన్న మార్పులు చేయాలని సూచించారు. ఈ పర్యటనలో మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, ఆర్డీవో సురేష్, ఎమ్మార్వో ఆరిఫ్ ఉద్దీన్ , మున్సిపల్ కమిషనర్ మనోహర్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న తో పాటు మంథని మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు

## కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

ప్రభాతవార్త, పెగడపల్లి:

పెగడపల్లి మండల కేంద్రంలో కీచులటపల్లె, ఎల్లాపూర్ వెంగళాయిపేట్ గ్రామాల్లో శుక్రవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ అనంతరం, స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా భూమేశ్వర్ మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలోని హే మార్కెట్‌లో పనిగంటల తగ్గింపు కోసం, బానిసత్వ విముక్తి కోసం పోరాడి ప్రాణాలర్పించిన కార్మికుల త్యాగాలను ఆయన స్మరించుకున్నారు. వారి పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న హక్కులని కొనియాడారుఈ కార్యక్రమంలో ఉపసర్పంచులు బత్తుల ప్రదీప్ , కుంచె రాజేందర్, నాయకులు ఓరుగల శ్రీనివాస్ బొమ్మెన స్వామి, కడారి తిరుపతి శనిగారపు ప్రవీణ్, బొమ్మన శంకర్, పురుషోత్తం, రామకృష్ణ, రౌట్ల స్వామి, లచ్చున్న, ఆత్మకూరు రాజేష్, సిగిరి రాజ్‌కుమార్ తదితర కార్మిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.!!ఘనంగా కార్మికుల దినోత్సవ వేడుకలు. ధర్మపురి,ప్రభాతవార్త.ధర్మపురి మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కార్మిక దినోత్సవ వేడుకల్ని



శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ధర్మపురి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్, హమాలీ సంఘం యూనియన్ ఆధ్వర్యంలో వేరువేరుగా జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజమల్లు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించారు. కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం 04 కోడ్ లు గా మార్చి , కార్మికులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు జంగం రవీందర్, బడుగు లచ్చయ్య, బడుగు రాములు, బొల్లారపు చంద్రయ్య, దూడ గంగాధర్, బత్తిని సునిత, అమ్మాయి, లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుడు నీకి సన్మానం



ఎండపల్లి ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజరాంపల్లి గ్రామానికి చెందిన మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు మంతెన స్వామి దళిత రత్న అవార్డుకు ఎంపికై గౌరవాన్ని అందుకున్నారు. మహనీయుల జయంతులను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. ఈ సందర్భంగా గురువారం రోజున హైదరాబాద్‌లోని కళాభారతి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంతెన స్వామికి, దళిత రత్న అవార్డును ప్రదానం చేశారు. అనంతరము శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు. దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ, సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్న మంతెన స్వామికి ఈ అవార్డు దక్కడం పట్ల గ్రామస్తులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ హాజరయ్యారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ మేతరీ రోజా రాణి ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా జరిగిందని మంతెన స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంతెన స్వామి ఉత్సవాల కమిటీ ్చెర్మన్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , మాదిగ హక్కుల దండోరా నాయకులు రెనుగుంట సునీల్ , పేరుమాండ్ల రామక్రిష్ణ ,కవ్వంపెల్లి రవి ,కుడెల్లి ప్రవీణ్ లకు , అందేలా భవాని రెడ్డి, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహాన్ని సర్పంచ్ కాసెట్టి వీరేశం ప్రారంభించారు. గ్రామానికి చెందిన చెనల్లా లక్షి ్మ హన్మయ్య ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంఆనందకరంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ లావణ్య, గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# రియల్ ధర్మారంలో గీత యజ్ఞం.

ధర్మపురి,ప్రభాతవార్త.

ధర్మపురి మండలం,తీగల ధర్మారం గ్రామంలో శ్రీకృష్ణ గీత ఆశ్రమంలో 47 వ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం గీత యజ్ఞాన్ని నిర్వహించారు. ఉదయం వేళలో దేవాలయంలో అభిషేకం, తులసి పూజ, గోపూజ, పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ గీతాశ్రమ అధ్యక్షులు వేముల రాజిరెడ్డి, ధర్మ జాగరణ విభాగ్ అశోక్ రావు,,గ్రామ సర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్య కొనుగోలు కేంద్రాల సందర్శన

పెగడపల్లి, ప్రభాతవార్త:

పెగడపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ శుక్రవారం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ చైర్మన్ రాములు గౌడ్ మాట్లాడుతూ వరి ధాన్యం తప్ప తాలు పేరుతో కటింగ్ పెట్టి రైతులను ఇబ్బంది పెడితే తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ సహకారంతో సివిల్ సప్లై అధికారులు, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి అలాంటి మిల్లులను సీజ్ చేపిస్తామన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని , రైతులను కొనుగోలు నిర్వాహకులు ,మిల్లర్లు ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని ,వరి ధాన్యం తప్పతాలు పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నట్టు మా దృష్టికి వచ్చిందని, అలాంటి ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, చెట్ల కిషన్, నాయకులు వంశీధర్ రావు ఎల్లయ్య, మక్కపల్లి మల్లేష్ , కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, సీఈవో గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం

పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముషం రమేష్ మే డే సందర్భంగా సీఐటీయు జెండా ఆవిష్కరణ సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దుకై పోరాటం చేయాలని పవర్ లోన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూశం రమేష్ అన్నారు. సీఐటీయు ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో ని బీ వై నగర్, నెహ్రూ నగర్ , గణేష్ నగర్ , చంద్రంపేట, రైతు బజార్ , శాంతినగర్ , పెద్దూర్ లో మేడే సందర్భంగా జెండాలు ఎగరవేశారు. భారీ ర్యాలీ నిర్వహించి మున్సిపల్ లేబర్ అడ్డా లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముశం రమేష్ మాట్లాడుతూ 1886 లో చికాగో నగరంలోని హె మార్కెట్ వద్ద కార్మికులు 8 గంటల పని దినం కోసం ప్రదర్శన చేస్తుంటే పోలీసులు చేసిన కాల్పుల్లో 7గురు కార్మికులు అమరులైన త్యాగ ఫలితంగా మే డే వచ్చింది అన్నారు . నేడు కేంద్రంలో బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను 29 చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లకు , పెట్టుబడిదారులకు అనుకూలముగా వారి లాభాల కోసం 4 లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు .ఈ లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు సంఘటితంగా పోరాడే హక్కు కార్మికులు సౌకర్యాలు కోల్పోవడం జరుగుతుందన్నారు . బీజేపీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటం చేయాలిసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్ , పద్మ. రమేష్ చంద్ర, మిట్టపల్లి రాజమల్లు, రాపల్లి రమేష్ , నాగరాజు , దేవదాస్ , సత్యం , శ్రీనివాస్, గణేష్. శ్రీరాం సదానందం , ఉడుత రవి కిషన్ , రూప ,ఆడెపు రజిత తదితరులు పాల్గొన్నారు

# స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

రేపాక మంగళగిరి లక్షి ్మ నర్సింహా స్వామి వారిని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ మల్లేశం ఎమ్మెల్యే ను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుడి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ రమణారెడ్డి, సర్పంచ్ లు భాస్కర్ రెడ్డి, మామిడి రాజు, కనుకరాజు, నేరెళ్ల విజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు గూడబాబు, ఉపసర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు కొంకటి మమత, యాదగిరి, జోగు రాజరత్నం పాల్గొన్నారు

# ఘనంగా కార్మికుల దినోత్సవ వేడుకలు.

ధర్మపురి,ప్రభాతవార్త

.ధర్మపురి మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కార్మిక దినోత్సవ వేడుకల్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ధర్మపురి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్, హమాలీ సంఘం యూనియన్ ఆధ్వర్యంలో వేరువేరుగా జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజమల్లు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించారు. కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం 04 కోడ్ లు గా మార్చి , కార్మికులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు జంగం రవీందర్, బడుగు లచ్చయ్య, బడుగు రాములు, బొల్లారపు చంద్రయ్య, దూడ గంగాధర్, బత్తిని సునిత, అమ్మాయి, లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని ఐతుపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకల అంజమ్మ మల్లయ్య, సెక్రటరీ మంజుల, ఉపసర్పంచ్ గోలి సంజీవరెడ్డి, వార్డ్ సభ్యులు హసీనా రజాక్ ,పద్మ సాగర్, రమ గంగాధర్, సరోజన వెంకటరెడ్డి, కుమార్, నవీన్ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిప్పంటుకొని రెండు ఎకరాల వరి పొలం దగ్ధం.

.సుమారు లక్ష రూపాయల పంట నష్టం..బోరున విలపిస్తున్న రైతు..

తంగళ్ళపల్లి ప్రభాతవార్త.

.ప్రమాదవశాత్తు నిప్పంటుకొని రెండు ఎకరాల వరి పొలం దగ్ధమైంది. సుమారు లక్ష రూపాయల పంట నష్టపోవడంతో రైతు బోరున విలపిస్తున్న ఘటన తంగళ్ళపల్లి మండలం ఓగులాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన ఎనగందుల ఎల్లయ్య తనకున్న వ్యవసాయ భూమిలో రెండు ఎకరాల వరి పంటను వేశాడు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని రెండు ఎకరాల వరి పంట దగమైంది. ఇన్ని రోజులు కష్టం చేసి, చెమటోడ్చి పంట చేతికొచ్చి బుక్కెడు బువ్వ తిందామనుకున్నా రైతుకు దుఃఖం మిగిలింది. దురదృష్టవశాత్తు అగ్నికి పంట పొలం దగ్ధమై పేద రైతు కుటుంబాన్ని రోడ్డున పడేసింది. సుమారు లక్ష రూపాయల వరకు పంట నష్టం జరిగింది. నిరుపేద బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# కాంగ్రెస్ తోనే పేదల కళ సాకారం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే పేదింటి కళ సాకారం అవుతుందని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మండలములోని పొత్తూరు గ్రామములో నూతనంగా నిర్మించిన నునుగొండ లావణ్య, మంచే లక్షి ్మ, ర్యాగటి లావణ్య ల ఇందిరమ్మ గృహ ప్రవేశానికి శుక్రవారం హాజరయ్యారు. ప్రజా పాలనలో ప్రజల క్షేమమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, మధు, రవీందర్ రెడ్డి, పర్శరాములు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచకార్మిక దినోత్సవం

ముస్తాబాద్ ప్రభాత వార్త.

మండలములోని గూడెం గ్రామములో హమాలి, తాపీ మేస్త్రిల ఆధ్వర్యములో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించుకున్నారు. అనంతరం, జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ తాటిపెల్లి శంకర్, దగ్గు నవీన్, హమాలి సంఘం అధ్యక్షులు మాందాటి దేవరాజు, తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షులు సడిమెల రవి, శంకర్, అగయ్యా, రవి, కుర్ర సావిత్రి, హమాలి సంఘం కార్మికులు, తాపీ కార్మికులు, గ్రామ కార్మికులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలపై కార్మికులకు అవగాహన పెంచాలి

**బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి**

**కలెక్టర్ చిత్ర మిశ్రాకలెక్టరేట్ ఆడిటోరియంలో మేడే వేడుకలు**

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:

సమాజ అభివృద్ధిలో కీలకమైన కార్మికుల ఆరోగ్యం,భద్రతకు అన్ని విధాలుగా అండగా ఉంటామని కలెక్టర్ చిత్రా మిశ్రా భరోసానిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అర్హులైన భవన నిర్మాణ రంగ కార్మికులను వెల్ఫేర్ బోర్డు కింద నమోదు చేయించాలని అధికారులను ఆదేశించారు. కార్మికులకు ప్రభుత్వం అందించే పథకాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, అందించే ఆర్థిక సాయం వారికి తెలిసేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.బాయిలర్స్, ఫ్యాక్టరీ డిపార్ట్మెంట్ అధికారులు తరచుగా పరిశ్రమలను తనిఖీ చేస్తూ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నమోదు కాని పరిశ్రమలు గుర్తించి చట్ట పరిధిలోకి వచ్చేలా చూడాలన్నారు. వీధి వ్యాపారులు, గ్రిగ్, మున్సిపల్ తదితర విభాగాల్లో పనిచేస్తూ అసంఘటిత కార్మికులుగా నమోదు కాకుండా ఉంటే వెంటనే నమోదు చేయించాలని అధికారులను ఆదేశించారు. కార్మికులకు ఈఎస్ఐ ద్వారా అందుతున్న వైద్య సేవలు వివరిస్తూ.. కార్మికులు యజమాని మధ్య మంచి వాతావరణం ఉండేలా చూడాలన్నారు.1840 ఏళ్ల కార్మికులను పీఎంఎస్ వైఎం కింద నమోదు చేయించాలన్నారు. ఆపరేషన్ ముస్కాన్ లో మాత్రమే కాకుండా తరచుగా తనిఖీలు నిర్వహిస్తూ బాల కార్మికులు లేని జిల్లాగా కరీంనగర్ ను తీర్చిదిద్దాలని వివరించారు.కార్మికుల పిల్లలకు అందించే విద్య, అంగన్వాడి కేంద్రాల సేవలు వివరించాలన్నారు. ఉపాధి కల్పన శాఖ అందించే నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని కార్మికులకు సూచించారు. నైపుణ్యాలు కలిగిన కార్మికులకు టామ్ కామ్ ద్వారా విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు వివరించారు.మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల ఆరోగ్యం, కుటుంబ భద్రతకు పెద్దపీట వేస్తుందన్నారు. ఏటీసీ ( అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) ద్వారా నైపుణ్యాలు కల్పిస్తూ జపాన్, జర్మనీ, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు వివరించారు. మ్యాన్ హోల్ లో మనుషులకు బదులు యంత్రాలు ఉపయోగించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ కార్మికులకు అన్ని వసతులు కల్పించాలన్నదే లేబర్ డే ఉద్దేశమన్నారు. అన్ని వర్గాల కార్మికుల హక్కులు రక్షి ంచాలని పేర్కొన్నారు.మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల శ్రమతోనే దేశం, రాష్ట్రం, నగరం అభివృద్ధి చెందుతుందన్నారు. శానిటేషన్ కార్మికుల నగరాన్ని శుభ్రం చేస్తుండటంతోనే మనం ఆరోగ్యంగా ఉంటున్నామని వివరించారు. వారి భద్రత, బీమా, సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. వేతన సవరణ చేపట్టి జీతాలు పెంచుతామని పేర్కొన్నారు.డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి కలిసికట్టుగా కృషి చేద్దామని పేర్కొన్నారు.అంతకుముందు రాష్ట్ర కార్మిక శాఖ రూపొందించిన బ్రోచర్ ఆవిష్కరించారు.అనంతరం బెస్ట్ ఎంప్లాయిమెంట్ అవార్డులు, బెస్ట్ మేనేజ్మెంట్ అవార్డు, స్పెషల్ కేటగిరి పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా సంస్కృతిక కళాకారుల నృ త్యాలు అలరించాయి.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివా సరెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ కోలా ప్రసాద్, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ తిరుపతిరావు, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ రెడ్డి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ అశోక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఓఆర్ఆర్ వద్ద ఘోర ప్రమాదం

**ఆరుగురు సిరిసిల్ల వాసుల దుర్మరణం.**

**. ముగ్గురు చిన్నారులు బలి!సిరిసిల్ల లో తీవ్ర విషాదం**

**సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో తీరని విషాదం నెలకొంది. శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు (ఓ ఆర్ ఆర్ ) ఎగ్జిట్16 వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. గత రెండేళ్లుగా హైదరాబాద్‌లోని సనత్ నగర్‌లో నివాసముంటున్న ఈ కుటుంబం, యాదగిరిగుట్ట మరియు స్వర్ణగిరి క్షేత్రాలను దర్శించుకుని తిరిగి వస్తుండగా మృత్యువు కబళించింది. మార్గమధ్యంలో ఆగి ఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న కారు (టి ఎస్ 23 ఎఫ్ 2298) అతివేగంగా వెనుక నుంచి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది.

ప్రమాద తీవ్రతకు కారు పూర్తిగా నుజ్జునుజ్జు కాగా, అందులో ప్రయాణిస్తున్న శ్రీనివాస్, శివ, లాస్యలతో పాటు ముగ్గురు చిన్నారులు మాధవ్, కృష్ణచంద్ర, రిషిక అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన శ్వేత అనే మహిళ ప్రస్తుతం ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. మృతులంతా సిరిసిల్లకు చెందిన ప్రముఖ బీఆర్ఎస్ నేత బొల్లి రామ్మోహన్ సోదరుడు రాజు కుటుంబ సభ్యులుగా పోలీసులు గుర్తించారు. దైవ దర్శనం ముగించుకుని సంతోషంగా ఇంటికి చేరుకోవాల్సిన కుటుంబం, గమ్యస్థానానికి చేరకముందే అనంత లోకాలకు వెళ్లడం అందరినీ కలిచివేస్తోంది.



ఈ వార్త తెలియగానే సిరిసిల్ల జిల్లా కేంద్రంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తమ సొంత గడ్డకు చెందిన వారు ఇలా ప్రమాదానికి గురికావడంతో బంధువులు, మిత్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఒకే కుటుంబంలో ఆరుగురు సభ్యులు మరణించడంతో ఆ ప్రాంతమంతా శోకసంద్రమైంది. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగమే ఈ ఘోర ప్రమాదానికి ప్రాథమిక కారణమని పోలీసులు భావిస్తున్నారు.

ఈ విషాద ఘటనపై సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలను శంషాబాద్ ఏసీపీకి ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన మహిళకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి లోతైన దర్యాప్తు జరుపుతున్నారు.

# ఐదో తేదీన జాబ్ మేళా

**నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి..**

**కలెక్టర్ చిత్రా మిశ్రా పోస్టర్ విడుదల..**

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99వ రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు మే 5వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శుక్రవారం కలెక్టర్ తన కార్యాలయంలో టాస్క్, ఎంప్లాయిమెంట్, ఇండస్ట్రియల్, స్పోర్ట్స్ శాఖల అధికారుల సమక్షంలో జాబ్ మేళా పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో జాబ్ మేళా నిర్వహిస్తు న్నామని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు తమ ప్రతిభను ప్రదర్శించి మంచి ఉద్యోగాలను పొందాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధి కల్పనా అధికారి తిరుపతిరావు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



# వెంటనే ధాన్యం తూకం వేయండి

**వరిధాన్య సేకరణ ప్రక్రియను పారదర్శకంగా వేగంగా పూర్తి చేయాలి**

**తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి.**

**రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దు**

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మరి ధాన్యం కొనుగోలులో జాప్యం వేయవద్దని వెను వెంటనే ధాన్యం తూకం వేసి తరలించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో శుక్రవారం రోజున నిర్వహించిన యాసంగి 202526 వరిధాన్య సేకరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా మరియు వేగంగా పూర్తి చేయాలని శ్రీయుత జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున జిల్లా సమీకృత కార్యాలయ సముదాయం (ఐ డి ఓ సి) లోని సమావేశ మందిరంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల క్లస్టర్ ఆఫీసర్స్ తో నిర్వహించిన సమీక్షా సమావేశంలో

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లా డుతూ:!!**

యాసంగి సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు మరియు దిగుమతుల్లో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని, లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని వరిధాన్యం కొనుగోలు కేంద్రాల క్లస్టర్ ఆఫీసర్స్ ను ఆదేశించారు.!!వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు వరిధాన్యం చేరే వరకు వరిధాన్యం కొనుగోలు కేంద్రాల క్లస్టర్ ఆఫీసర్స్, పౌర సరఫరా నాయబ్ తహశీల్దారులు మరియు సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు నిరంతరం పర్యవేక్షి ంచాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ముఖ్యంగా ఎండ తీవ్రత దృష్ట్యా కేంద్రాల వద్ద త్రాగునీరు, నీడ మరియు ఓఆర్ఎస్ (వీళీళీ) ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.విధుల్లో నిరక్ష ్యం వహించే సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కలెక్టర్ బి సత్యప్రసాద్ హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత, కోరుట్ల మెట్పల్లి డివిజినల్ అధికారులు జీవాకర్ రెడ్డి,నరసింహారావు, జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజర్ (సివిల్ సప్లైస్), నాయబ్ తహశీల్దారులు సివిల్ సప్లై, మరియు సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు మరియు తదితరులు పాల్గొన్నారు.





## పేదవాడి సొంతింటి కల సాకారం ఇందిరమ్మ ఇళ్లతోనే సాధ్యం

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదింటి సొంతింటి కల సాకారమవుతోందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల మండలం రూరల్ గొల్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఏక్కల్ దేవి తిరుపతిగంగరాజు దంపతుల గృహ ప్రవేశానికి,జాబితాపూర్ గ్రామానికి చెందిన లక్కం జల విజయ్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన గృహాలను ప్రారంభించిన ఎమ్మెల్యే,లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి కానుకగా చీరలను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద,మధ్యతరగతి వర్గాలే ప్రామాణికంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. గతంలో ఇందిరా గాంధీ హయాంలో ఇళ్లు నిర్మిస్తే, నేడు మళ్ళీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని గుర్తు చేశారు.మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆనాడు భూసంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్థను రూపుమాపారని కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని,అందులో భాగంగానే రెండెకరాల లోపు ఉన్న చిన్న,సన్నకారు రైతులందరికీ రైతు భరోసా నిధులను విడుదల చేశామని తెలిపారు.రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని వివరించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య,సర్పంచ్ ప్రకాష్,మాజీ ఏఎంసీ చైర్మన్లు కొలుగురి దామోదర్ రావు,నక్కల రాధా రవీందర్ రెడ్డి,మాజీ పాక్స్ చైర్మన్ సదాశివ రావు, ఉప సర్పంచులు మల్లేశం,సత్తిరెడ్డి,మాజీ సర్పంచ్ బాల ముకుందం,ఎంపీఓ రవి బాబు, సూర్య ప్రకాష్,; మహేష్,రాజా గౌడ్, మహిపాల్, సంతోష్,వార్డు సభ్యులు రాజకుమార్,కందుల లాస్య శేఖర్ గౌడ్,వివిధ గ్రామాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన పెరగాలి

## అదనపు కలెక్టర్ డి వేణు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన పెరగాలని అదనపు కలెక్టర్ డి.వేణు పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మే డే సందర్భంగా ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి శాఖలో పనిచేసే వారు శ్రామికులేనని, మనందరం శ్రమజీవులమేనని పేర్కొన్నారు. శ్రామిక హక్కులు, ప్రయోజనాలు పోరాటాల ద్వారానే సాధ్యమయ్యాయని వివరించారు. 1886లో చికాగోలో జరిగిన ఉద్యమాల అనంతరం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఏర్పడిందని, భారతదేశంలో 1923 నుండి మే డే వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని శ్రామిక సంఘాలకు కార్మిక శాఖ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై మరింత అవగాహన కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కార్మికులకు కూడా ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా చూడాలని కోరారు. కనీస వేతనాల చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలని, జిల్లాలోని సింగరేణి, ఆరఎఫ్‌సీఎల్, ఎన్‌టీపీసీ, కేశోరం వంటి పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కార్మికులకు మే డే పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ వెంకటరమణ, జిల్లా సహాయ కార్మిక అధికారి మొహమ్మద్ రఫీ, జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# అన్నదానం సేవలో ముందున్న సాయి అఖిల్ కుటుంబం.

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



అన్నదానం వంటి సేవా కార్యక్రమాల్లో సాయి అఖిల్ కుటుంబం ముందుండి ఆదర్శంగా నిలుస్తోందని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు. పట్టణానికి చెందిన కందుకూరి పద్మ-ప్రకాశ్ రావు (పెద్దన్న) దంపతుల చిన్న కుమారుడు చిరంజీవి కందుకూరి సాయి అఖిల్ (అమెరికా) పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగులకు అన్నదానం చేసి, పండ్లు, స్వీట్లు, టవల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిరుదు రాధాకృష్ణ, మినుపాల ప్రకాష్ రావు మాట్లాడుతూ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి సందర్భాల్లో ఆర్భాటాలకు దూరంగా ఉండి పేదలకు, వికలాంగులకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ప్రేరణగా నిలుస్తాయని, ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న), కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఊట్ల వరప్రదీప్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, సామల హరికృష్ణ, కొమురవెల్లి భాస్కర్, యెల్లె రాజు, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండ ఎర్రజెండా

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలో వివిధ గ్రామాలలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో హమాలీ సంఘం అధ్యక్షులు సోమిశెట్టి లింగయ్య జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిపిఐ పార్టీ జిల్లా కార్యక సభ్యులు తాళ్లపల్లి లక్ష్మణ్, స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ అలాగే సిపిఐ పార్టీ నాయకులు అమలు సంఘం నాయకులు పాల్గొన్నారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ ముందుగా కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలుపుతూ గత140 ఏళ్ల క్రితం మొదటిసారిగా అమెరికా, జపాన్, జర్మనీలో కర్మాగార వ్యవస్థ వచ్చి అక్కడ అనేకమైన తిరుగుబాటు జరిగింది ఆ తిరుగుబాటు 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో ఏం మార్కెట్ అనే ప్రాంతంలో మొదటిసారిగా కార్మికులందరూ ఐక్యమై ఫ్యాక్టరీ యజమానుల పైన తిరుగుబాటు చేసిన రోజు ఆ రోజులలో కార్మికులకు ఏ హక్కులు లేవు పని దినములకు ఒక సిస్టం లేదు రోజుకు 16 గంటల నుండి 24 గంటలు పని చేసిన రోజులవి మనకిక బతుకుదెరువు లేదు ఇక తిరుగుబాటు చేయడమే బతుకుదెరువు అని 1886 మే 1న ఎం మార్కెట్లో చికాగో నగరంలో తిరుగుబాటు బావుటను ఎగురవేస్తూ ఆ యొక్క ర్యాలీ చేస్తున్న కార్మికుల పైన విచక్షణ రహితంగా బుల్లెట్ల వర్షం కురిపించినటువంటి అమెరికా సామ్రాజ్యవాదులు ఆరోజు చాలామంది కార్మికులకు కాళ్ల రెక్కలు విరిగి దెబ్బలు తాకి ఏడుగురు కార్మికులు అక్కడికక్కడే వీర మరణం పొందారు ఆ యొక్క చిందినటువంటి రక్తం నుంచే ఏర్పడ్డదే ఎర్రజెండా ఆ ఎర్రజెండాను పద్మశాలీలు తయారు చేయలేదు నిన్న కాక మొన్న ఒక పార్టీ పెట్టిన కవిత ఏ కలర్ జెండా పెడితే బాగుంటుందోనని విషయం కాదు పింగిలి వెంకయ్య తయారుచేసిన మూడు రంగుల జెండా కాదు కాబట్టి కార్మికుల యొక్క రక్తం నుంచే పుట్టినటువంటిదే ఎర్రజెండా కాబట్టి 1886లో తిరుగుబాటు తర్వాత ప్రపంచ వ్యాప్తంగా జర్మనీ, జపాన్,అమెరికా, ఐరోపకం డాల్లో తిరుగుబాటు జెండాను ఎగరవేసిన తర్వాత 1890లో మొదటిసారిగా ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని దినాన్ని ప్రభుత్వం ప్రకటించింది ఆ ప్రకటన తర్వాతే ప్రపంచ కార్మికులకు ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నా కార్యక్రమాన్ని తెలియపరుస్తూ బిజెపి పార్టీ ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులకు ఎనలేనటువంటి అన్యాయం చేస్తున్నది ఇవాళ సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికుల ఉసురు పోసుకుంటుందని మీ అందరికీ మనందరికీ తిరుగుబాటు లేకుండా తరుగుబాటు లేకుండా మనకు న్యాయం జరిగే కొరకు రానున్న కాలంలో ఒక హమాలి కార్మిక సంఘమే కాదు 40 కోట్ల మంది ఈ ఒక్క ఆర్గనైజేషన్ సెంటర్ల కింద కార్మికులు ఏఐటీయూసీ, సిఐటియు ఇతర సంఘాలలో పనిచేస్తున్నారు కార్మికుల హక్కుల కోసం కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం ద్వారానే సాధించుకోవాలని కార్మికులందరికీ సిపిఐ పార్టీ భారత కమ్యూనిస్టు



పార్టీ అండగా ఉంటుందని జిల్లా కార్యవర్గ సభ్యుడు తాళ్లపల్లి లక్ష్మణ్ అన్నారు స్థానిక సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపి హమాలి కార్మికులకు సంఘం భవనం కోసం ప్రభుత్వ భూమి ఒక గుంట కేటాయించడానికి సహకరిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో హమాలి సంఘం గ్రామ అధ్యక్షులు సోమిశెట్టి లింగయ్య, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి లక్ష్మణ్, స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు రామడుగు వెంకటేష్, సిపిఐ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సూత్రాల స్వామి, ఏఐటిసి నాయకులు గరగంటి శంకరయ్య, కొక్కు సదానందం, అప్పని వీరస్వామి, రామినేని తిరుపతి, పెండెం సమ్మయ్య, శాతల్లా సమ్మయ్య, శాతల రవి, హలీమా, కార్మిక సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు

# అబ్బాపూర్ లో ఘనంగా మే డే వేడుకలు



జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ (మేడే) వేడుకలు శుక్రవారం రోజున అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.శ్రమజీవుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ గ్రామ ప్రజలు,హమాలీ కార్మికులు ఈ వేడుకలను నిర్వహించారు.ఎర్రజెండా ఆవిష్కరణ: గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద కార్మిక సంఘాల నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు ఎర్రజెండాను ఆవిష్కరించి,నినాదాలతో హోరెత్తించారు.అమరవీరులకు నివాళి: చికాగో అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ,వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.కార్మిక ఐక్యత: ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని,అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని కోరారు.8 గంటల పనిదినం కోసం జరిగిన పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు పబ్బాల శంకరయ్య,నాయకులు బొమ్మన వేణి అంజయ్య,కొమ్మ నరసయ్య,జంగం భద్రయ్య,జంగిలిరాజిరెడ్డి,కొమ్మ రాజేశం,బూమల్ల ఐలయ్య,తిరుపతి,వృత్తి సంఘాల నాయకులు,హమాలి కార్మికులు,కూలీలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి ఒకరికొకరు మేడే శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## పాటల సి.డి ఆవిష్కరణ

గోదావరిఖని ,ప్రభాతవార్త:




ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి మాజీ అధ్యక్షులు వై. గట్టయ్య జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన పాటల సి.డి శుక్రవారం మేడే సందర్భంగా ఆవిష్కరించారు. పవర్ హౌజ్ కాలనీలోని గట్టయ్య నివాసంలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు ముఖ్య అతిథిగా పాల్గొని సి.డి ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కనకరాజు మాట్లాడుతూ గట్టయ్య జీవితాన్ని పాటల రూపంలో తీసుకువచ్చి ఆవిష్కరణ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆయన సింగరేణి కార్మికుల హక్కుల కోసం వివిధ హోదాల్లో పనిచేసి విశేష కృషి చేశారని కొనియాడారు. సంస్థ అధ్యక్షుడు మద్దెల దినేష్ మాట్లాడుతూ గట్టయ్య నిజాయితీ, నిబద్ధతలకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. అతి చిన్న స్థాయి నుంచి యూనియన్‌లో అంచెలంచెలుగా ఎదిగి కార్మికుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. ఈ పాటల రచనకు కవి, రచయిత మోటపలుకుల రమేశ్ సహకారం అందించారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గట్టయ్య కార్మిక సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రులతో చర్చించిన ఫోటోలతో కూడిన గ్యాలరీని ప్రదర్శించి, స్మారక చిహ్నాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై. లెనిన్, ఏఐటియుసి నాయకులు జి.విజయ్ కుమార్, గట్టయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన.

ఓదెల ,ప్రభాతవార్త:

గుండ్లపల్లి రైతు వేదికలో శుక్రవారం వ్యవసాయ విజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తున్నా శాస్త్రవేత్తలు ప్రొఫెసర్ డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ రైతులు యూరియా అలాగే రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, పంట వైవిధ్యీకరణ పాటించాలని కోరారు మార్కెట్‌లో అధిక గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేయడం ద్వారానే అధిక లాభాలు గడించవచ్చని సూచించారు సిఫారసు చేసిన రకాలనే సాగు చేయాలని సేంద్రియ సాగు విధానం పాటించాలని ,తొలకరి జల్లులతో పచ్చి రొట్ట ఎరువులైనటువంటి జనుము, జీలుగా, పెసర ను వేసుకొని రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని, మోతాదుకు మించి ఎరువులను వినియోగించడం వల్ల భూసారం దెబ్బ తింటుందని తెలిపారు తెలంగాణ సోనా, కునారం వరి 2 ( కేఎన్ఎం 1638), సిద్ధి (డబ్ల్యూజిఎల్ 44), హెచ్ఎంటి సోనా మండల , జై శ్రీరామ్ వంటి వాటిని సాగు చేయాలని సూచించారు. వ్యవసాయ అధికారి బి భాస్కర్ మాట్లాడుతూ ఎరువులు , పురుగుమందులు, సలహాలు సూచనలు పాటించడం వల్ల రైతులకు అధిక దిగుబడి వస్తుంది అన్నారు . రైతులు సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని ,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని కోరారు శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి చర్చించి వారి సందేహాలను నివృత్తి చేశారు ఈ కార్యక్రమంమండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పిట్టల రవి కుమార్, డా.తిరుపతి, డా .విలేకర్, ఏఈఓ రాహుల్ పుప్పాల శంకర్, మడక ఆవల ప్రసాద్, పుచ్చకాయల వీరయ్య, స్వామి పాల్గొన్నారు

# 5న పెద్దపల్లిలో ఉద్యోగుల సామూహిక నిరాహార దీక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన రాష్ట్ర కేంద్ర జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 5న పెద్దపల్లి జిల్లాలో సామూహిక నిరాహార దీక్ష నిర్వహించనున్నట్లు జేఏసీ ఛైర్మన్ బొంకూరి శంకర్ ప్రకటించారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల నాయకులు సమావేశమై దీక్షా కార్యక్రమ నిర్వహణ, కార్యాచరణపై సమిష్టి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ ఛైర్మన్ మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సాగనున్న ఈ దీక్షలో జిల్లాలోని ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పీఆర్సీ అమలు, పెండింగ్



బిల్లుల విడుదల, తక్షణ నగదు రహిత ఆరోగ్య భద్రత, పాత పెన్షన్ పునరుద్ధరణ వంటి 4 ప్రధాన డిమాండ్లతో పాటు పెండింగ్ లో ఉన్న 64 అంశాల పరిష్కారం కోసం ఈ పోరాటం చేపట్టినట్లు వివరించారు. తెలంగాణ ఉద్యమాన్ని మైమరిపించే విధంగా సాగనున్న ఈ ఉద్యమంలో ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టర్ కు ముందస్తుగా వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఎండాకాలం పరిస్థితులకు అనుగుణంగా దీక్షా శిబిరం వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఓ బాధ్యులు సాజిద్ అలీ, రవీంద్రనాథ్, టీఎన్జీఓ జిల్లా బాధ్యులు శ్రీధర్, శిల్ప, ట్రెజరీ ఫోరమ్ తరపున అయిరెడ్డి సందీప్ రెడ్డి, ప్రేమ్, స్వప్న, వెటరినరీ ఫోరమ్ నుండి సౌమ్య, టీచర్ల సంఘాల ప్రతినిధులు మెరుగు సతీష్, గుర్రం శ్రీనివాస్, రవీందర్, పుల్ల రాజేందర్, కనుగంటి శ్రీనివాస్, పంచాయితీ సెక్రటరీల సంఘం నుండి సంతోష్, నిశాంత్, ఏఈల సంఘం నుండి పూర్ణ చందర్, వినయ్, ఇరిగేషన్ నుండి కొమురయ్య, రాజ ప్రసాద్, పరశురాములు, మెడికల్ ఫోరమ్ నుండి శ్రీనివాస్, లక్ష్మణ్, ప్రవీణ్, యునైటెడ్ ఫోరమ్ నుండి ముస్తఫా పాల్గొన్నారు.

## కన్నుల పండువగా గిరి ప్రదక్షిణ



జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహా స్వామి క్షేత్రం అత్యంత మహిమాన్వితమైనది.పౌర్ణమి పురస్కరించుకుని ఇక్కడ నిర్వహించిన గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తుల కోలాహలం మధ్య సాగింది. గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.పౌర్ణమి రోజున కొండ చుట్టూ ప్రదక్షిణ చేయడం వల్ల మనశ్శాంతి కలుగుతుందని,స్వామివారి కృప లభిస్తుందని భక్తుల .గ్రామం నుండే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని, గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు.

# ప్రజల్లో అవగాహనతోనే నేరాల నియంత్రణ

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

ప్రజల్లో అవగాహనతోనే నేరాల నియంత్రించవచ్చని పెద్దపెల్లి షీ టీమ్ సభ్యురాలు మోనిక అన్నారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపెల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన కల్పించే 99 రోజుల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దకల్వల గ్రామంలో 100 రోజుల ఉపాధి హామీ పనులు చేస్తున్న కార్మికులు, ప్రజా ప్రతినిధులకు షీ టీమ్ సభ్యులు సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మోనిక మాట్లాడుతూ మహిళల



భద్రత, బాలల రక్షణ, ఆన్‌లైన్ మోసాలు మరియు మత్తు పదార్థాల పై ముఖ్యమైన సూచనలు అందించారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ ప్రతి రోజు బస్టాండ్లు, ప్రధాన చౌరస్తాలు, కళాశాలల వద్ద మరియు ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు లేదా విద్యార్థులు ఎవరైనా వేధింపులకు గురైనట్లయితే భయపడకుండా వెంటనే షీ టీమ్ 6303923700 నంబర్‌ను సంప్రదించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, లోన్ యాప్‌ల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళలు ఏదైనా ప్రమాద పరిస్థితులు లేదా బెదిరింపులు ఎదుర్కొంటే వెంటనే 100 లేదా 112 అత్యవసర నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు సురేష్ పాల్గొన్నారు.

## వ్యవసాయ ప్రత్యేక కార్యక్రమాలు విజయవంతం చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



వ్యవసాయ ప్రత్యేక కార్యక్రమాలు విజయవంతం చేయాలి అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మే 4 నుంచి 9 వరకు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. మే 4న 2600 రైతు వేదికల్లో సహజ వ్యవసాయం, నానో యూరియా, మట్టిపరీక్షలపై అవగాహన కల్పించాలన్నారు. ఆయిల్ పామ్ సాగును 12 లక్షల ఎకరాలకు పెంచడమే లక్ష్యమని, 250 కేంద్రాల ద్వారా మొక్కజొన్న కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. యాసంగి సీజన్ లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరగాలని స్పష్టం చేశారు. మే 2న నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

రామగిరి ప్రభాతవార్త

రామగుండం ఆర్ జి త్రీ లో ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆకుల వెంకన్న పటేల్ ఆధ్వర్యంలో 140వ మేడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఓసిపి వన్, ఎస్.ఎం.ఎస్ ప్లాంట్ ఓసిపిటు తో పాటు సెంటనరికాలనీ కాలనీ ఐఎఫ్టియు కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ.వెంకన్న పటేల్ మాట్లాడుతూ చికాగో నగరంలో ఎనిమిది గంటల పని విధానానికి కార్మిక వర్గం పోరాటాలు నిర్వహించడం ఆ సందర్భంగా కొంతమంది కార్మికులు ఆ పోరాటంలో మరణించడం వారి యొక్క త్యాగం వల్ల ఎనిమిది గంటల పని విధానం అమలైందని కానీ నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్





కోడ్స్ తీసుకు వచ్చి 12 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి పూను కున్నదన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం కలిసికట్టుగా కేంద్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.రమేష్, టి.రాజమల్లు,బి.శ్రీనివాస్, డి శ్రీనివాస్ ,సంపత్ ,నాగరాజు, రవీందర్, రాజు, రాఖీ, ఆర్.మల్లేష్, టీ.కనకలక్ష్మి, ఎస్.ఓదెమ్మ, ఆర్.రాధ, మల్లమ్మ, అరుణ, ఈ.లక్ష్మీ పాల్గొన్నారు.

## ప్రజల సేవలో కాంగ్రెస్ సేవాదళ్



పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రజల సేవలో కాంగ్రెస్ సేవాదళ్ ముందుంటుందని తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి అన్నారు. శుక్రవారం నాంపెల్లిలోగల హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సమర్థ శిక్షణ శిబిరం రాష్ట్ర అధ్యక్షులు మిద్దేల జితేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు జరిగే ఈ శిక్షణ శిబిరంలో రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, నియోజకవర్గ అధ్యక్షులు, మండల అధ్యక్షులు మరియు కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొల్లి స్వామి మాట్లాడుతూ సేవాదళ్ కార్యకర్తలు మరియు నాయకులు నైపుణ్యం పెంచుకుని పార్టీ అభివృద్ధికి, సామాజిక కార్యక్రమాలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రజలకు సేవ మరియు సహకారం అందించడంలో సేవాదళ్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. 1923లో ప్రారంభమైన సేవాదళ్ దేశ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారితో పోరాడిందని, దీనికి మొదటి అధ్యక్షులు పండిట్ నెహ్రూ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మల్లేశం, సంగేమ్ రాజుకుమార్, చొప్పదండి సతీష్, ఇంజపురి కుమార్ పాల్గొన్నారు.

# ఇల్లు లేని కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం

## మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:

ఇల్లు లేని కార్మికుల కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కార్మిక దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. మంథని పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద నిర్వహించిన మేడే వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని, ముఖ్యంగా మున్సిపల్ కార్మికులు పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ అభివృద్ధికి విశేషంగా తోడ్పడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు.అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ బాధ్యతలను నిబద్ధతతో



నిర్వహిస్తూ సమాజ పురోగతికి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.మంథని పట్టణంలో పనిచేస్తున్న కార్మికుల్లో ఇల్లు లేని వారికి గుర్తింపు ఇచ్చి, వారికి ఇందిరమ్మ ఇళ్లను అందించే ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంథనిమున్సిపల్ ఛైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ వైస్ ఛైర్మన్ సహేందర్ రెడ్డి, సీఐటీయూ నాయకులు గణేష్ తో పాటు పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాల పెంపు

## రాష్ట్ర ఐటి మంత్రి డి.శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:

గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మంథని పట్టణంలో నిర్వహిస్తున్న"సూపర్ సమ్మర్" వేసవి శిబిరాన్ని మంత్రి శ్రీధర్ బాబు సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. టిఫైబర్ సంస్థ, సూపర్ టీచర్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిబిరం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)రోబోటిక్స్ వంటి ఆధునిక రంగాలలో శిక్షణ అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను మంత్రి పరిశీలించారు. కంప్యూటర్



ప్రాథమిక నైపుణ్యాలు ఏఐ భావనలు రోబోటిక్స్ అనువర్తనాలలో విద్యార్థులు సాధించిన పురోగతిని అభినందించారు. గ్రామీణ ప్రాంతాలకు సాంకేతిక విద్యను చేరువ చేయడంలో టిఫైబర్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని మంత్రి పేర్కొన్నారు. వేగంగా మారుతున్న ప్రపంచంలో డిజిటల్ అక్షరాస్యత ఎంతో అవసరమని ఆయన అన్నారు. రోబోటిక్స్ విభాగంలో విద్యార్థులు రూపొందించిన మూన్ ల్యాండర్ నమూనాను మంత్రి వివరించారు. అంతరిక్ష పరిశోధనలో దీనికి ఉన్న ప్రాముఖ్యతను విద్యార్థులు వివరించగా మంత్రి అభినందించారు. డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులోకి తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం మంథని నుండి సుమారు 70 మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొంటుండగా, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొత్తం 351 మంది విద్యార్థులు ఈ నెల రోజుల కార్యక్రమంలో నమోదు చేసుకున్నారు. రామగుండం, పెద్దపల్లి, సుల్తానాబాద్ ప్రాంతాలలో వారం రోజుల చొప్పున శిక్షణా తరగతులతో ఈ కార్యక్రమాన్ని దశలవారీగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, విద్యాశాఖ ప్రతినిధులు, కార్యక్రమ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతి యాదవ్ జన్మదిన వేడుకలు

రామగిరి ప్రభాతవా ర్త

మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ జన్మదిన వేడుకలు శుక్రవారం నియోజవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగిరి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేసి శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, నాగ పెల్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, బాబురావు, ముస్త్యాల సర్పంచ్



సుంకరి మహేందర్ ,కండె పోషం, కొండవేణ ప్రభాకర్, టక్కు రాజయ్య, బాద్రపు శ్రీనివాస్, సందీప్, శ్రీనివాస్, మొగిలి తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ డివిజన్ భవన నిర్మాణ పనుల పట్ల మంత్రి సంతృప్తి

మంథని ప్రభాతవార్త :



మంథని పట్టణంలో రూ.4.50 కోట్ల తో నిర్మాణం అవుతున్న సమీకృత రెవెన్యూ డివిజన్ కార్యాలయం భవన నిర్మాణ పనులను శుక్రవారం మంత్రి శ్రీధర్ బాబు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల ప్రకారం సమీకృత రెవెన్యూ డివిజన్ కార్యాలయం నిర్మాణం అధికారులు, నిర్మాణ సంస్థ వారు సమన్వయంతో చేపట్టుతున్న పనుల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ జరుగుతున్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుకున్న సమయానికి భవన నిర్మాణాన్ని పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండల కేంద్రంలోని వెంకటలక్ష్మి గార్డెన్స్ లో కేశనపల్లి గ్రామానికి చెందిన చుంచు రమేష్ యాదవ్ కుమారుడు శివ సింధూజ వివాహ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, లక్కారం సర్పంచ్ అత్తె చంద్రమౌళి, దరియాపూర్ మాజీ సర్పంచ్ స్రవంతి శ్రీనివాస్, నాయకులు తిత్తుల శ్రీనివాస్ తదితరులున్నారు.

## దరియాపూర్‌లో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం దరియాపూర్‌లో లబ్ధిదారురాలు ఇనుముల రమణీల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సర్పంచ్ రాపల్లి రాజయ్య శుక్రవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కలవేన సమ్మక్క చేరాలు, వార్డు సభ్యులు కందునూరి ప్రశాంత్, దొడ్ల కమల కిషన్, మంద మంజూల మహేందర్ తదితరులున్నారు.

## బుధవారం పేటలో ఘనంగా మేడే వేడుకలు

రామగిరి ప్రభాతవార్త

బుధవారం పేట (రామయ్యపల్లి) గ్రామంలో మేడే వేడుకలు శుక్రవారం గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్, మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సిబ్బందికి శాలువాలతో సన్మానించి మే డే శుభాకాంక్షలు తెలిపారు. హమాలీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు జెండా ఎగురవేసి హమాలి సంఘం నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు,. మేడే సందర్భంగా1886 మే 1న, అమెరికాలోని షికాగోలో వేలాది మంది కార్మికులు ఎనిమిది గంటల పనిదినం కోసం సమ్మె నిర్వహించి వారి పోరాట స్పూర్తితో ఎనిమిది గంటల పని దినం ఇప్పటివరకు కొనసాగుతుందని, ఈ క్రమంలో జరిగిన హింసాత్మక ఘటనలు, పోలీసుల కాల్పులలో కార్మికులు మరణించగా వారి పోరాట స్పూర్తిగా ఈ దినాన్ని మేడే గా ఎంచుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాకేష్ హమాలి సంఘం సభ్యులు జిల్లాల ఓదెలు, కన్నూరి ప్రభు రాయమల్లు, జంగాపల్లి తిరుపతి, శీలంనర్సయ్య, కన్నూరిరాజు, కన్నూరికుమార్, కన్నూరి కొమురయ్య, కన్నూరి సుమంత్, ఎల్లయ్య, రేణికుంట రమేష్, సముద్రాలసతీష్, కేతిరి సమ్మయ్య, బావు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



రామగిరి ప్రభాతవార్త

రామగుండం ఆర్ జి త్రీ సిఐటియు ఆధ్వర్యంలో అన్ని గనుల పై మేడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించి జెండాలు ఆవిష్కరించారు. చికాగో అమరవీరులను స్మరించుకొని ఉత్సాహంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బ్రాంచి కార్యదర్శి దొమ్మటి కొమురయ్య మాట్లాడుతూ 140 వ, మేడే ను 29 కార్మిక చట్టాలను కోల్పోయి 4 లేబర్ కోడ్స్ అమలవుతున్న సందర్భంలో జరుపుకోవడం జరుగుతుందనీ మనమంతా సంఘటితంగా మేడే స్పూర్తి తో పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. సంస్థ పరిరక్షణ ఉద్యోగబద్రత కొరకు కార్మికసోదరులు సిద్ధం కావాలని, రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన 52 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని, కొత్త బావులకు పర్మిషన్ ఇవ్వాలని, మెడికల్ బోర్డ్ నిర్వహించాలని, అన్ఫిట్ ఐన వారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని, పెండింగ్ అన్ని అంశాలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.వెంకటేశ్వర్లు, ఈ.కుమార్, కె.వేణుగోపాల్ జి.గోపాల్, ఎండి.ఆమేద్ పాషాడి.రవికుమార్, ఎం.సదానందం ఎన్. రమణా రెడ్డి, కె. రాజేష్, విజేందర్ రెడ్డి, కె. సత్తయ్య, బి.రాయమల్లు పి. రాజేశం,ప్రవీణ్ మల్లికార్జున్,రాజబాబు, రాజేష్,పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను సన్మానించిన కౌన్సిలర్ శ్రీలత క్రాంతి



మంథని రూరల్ ప్రభాతవార్త :

ప్రపంచ మే డే జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం బోయిన్ పేట్ 6వ వార్డ్ కు నిరంతరం సేవలు అందిస్తూ బోయిన్ పేట్ అభివృద్ధికి తోడందిస్తున్న కార్మికలను వార్డు కౌన్సిలర్ పోతరవేన శ్రీలత క్రాంతి శాలువాతో సన్మానించి వారి సేవలకు గుర్తింపుగా షీల్డ్ లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎదుటి వారి కష్టాన్ని దోచుకుంటున్న ఈ రోజుల్లో కూడా కల్మషం లేకుండా నిరంతరం సేవలు చేస్తున్న ప్రతి ఒక్క కార్మిక సోదరి సోదరులకు ధన్యవాదములు తెలిజేశారు.అదేవిదంగా బోయిన్ పేట్ కు సేవాలందిస్తున్న కార్మిక సోదరులను గౌరవించుకోవడం మా అదృష్టం గా భావిస్తున్నామని తెలిపారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అధిక యూరియానీ తగ్గించాలి



మంథని రూరల్ ప్రభాతవార్త :

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వా విద్యాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మంథని మండలం చిన్న ఓదెల గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రైతులకు అవగాహనా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ అరుణ్ కుమార్ డాక్టర్ శ్రావణ్ పాల్గొని రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధిక యూరియా వాడకంని తగ్గించాలని అవసరానికి మించి పురుగుమందు వాడటం వల్ల జరిగే నష్టాలని రైతులకి క్షుణ్ణంగా వివరించారు. అలాగే విశ్వవిద్యాలయం నుండి రూపొందించిన వివిధ వరి రకాల వంగడాల గురించి వివరించి వాటి యొక్క లాభాలను రైతులకి తెలియజేశారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి డాక్టర్ నవ్య వ్యవసాయ విస్తారణ అధికారి మురళీ, గ్రామ సర్పంచ్ నాగుల శారద రాజయ్య పంచాయతీ సెక్రెటరీ రైతులు పాల్గొన్నారు.

# గుర్రం వెంకటేశ్వరరావు మరణం బాధాకరం

## సర్పంచ్ గుర్రం  ఆవేదన

**తల్లాడ, మే 01, ప్రభాతవార్త**

తల్లాడ సొసైటి చైర్మన్‌గా పనిచేసి అకాల మరణం పొందిన గుర్రం వెంకటేశ్వరరావు తమ నుండి దూరమై ఐదు సంవత్సరాలు కావస్తున్నా తమ కుటుంబ సభ్యుల మధ్య ఉన్నట్లుందని పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జరిగిన ఆయన ఐదవ వర్ధంతి సందర్భంగా పినపాకలో తమ కుటుంబ సభ్యులైన జిల్లా కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధా కిషోర్‌తో పాటు కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలతో ఎంతో అప్యాయంగా



ఉండే తన తండ్రి వెంకటేశ్వరరావు సొసైటి ఎన్నికల ద్వారా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి, సమర్థవంతంగా చైర్మన్ పదవి పూర్తి చేశారని గుర్తు చేస్తూ ఆయన బ్రతికున్నట్లైతే తాను సర్పంచ్‌గా గెలుపొందడం పట్ల సంతోషం వ్యక్తం చేసేవారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన తండ్రి



స్మరకార్థం భవిష్యత్తులో పేదలకు స్వచ్ఛందంగా సోదరుడితో కలిసి సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతుందని తెలిపారు.

## తల్లాడలో ఘనంగా మే డే వేడుకలు




**తల్లాడ, మే 01, ప్రభాతవార్త**

తల్లాడ మండలంలో ఘనంగా మే డే వేడుకలను కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. ఐఎఫ్‌టియూ ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకే మే డే ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆందోళనకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నరేష్, ఐనాల రామలింగేశ్వరరావు, డి. శ్రీనివాసరావు, ఎస్‌కె. లాల్‌మియాలు కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ 1886 నాటి చికాగో ఉద్యమాల ప్రస్తావనను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ నాగుల్‌మీరా, సైదులు, సీతారామిరెడ్డి, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, దారావతు రమణ, గుండ్ల రాఘువ, వెంకన్న పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణి



**తల్లాడ, మే 01, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గొల్లగూడెం, కృష్ణాపురం గ్రామపంచాయితీ సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీరకృష్ణ ఆర్థిక సహాయంతో శుక్రవారం ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడూరి వీరకృష్ణ, గ్రామ సెక్రటరీ కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహారావు, ఇలాసారపు వెంకటేశ్వర్లు, బొడ్డు శ్రీను, గొల్లమందల సింహాద్రి, కోడూరు సత్యనారాయణ, గుండ్ల బాలకృష్ణ, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, ఇస్నేపల్లి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## 3న శ్రీ ముత్యాలమ్మ తల్లి గుడి పునర్నిర్మాణానికి భూమి పూజ

**మర్రిగూడ, మే1, ప్రభాతవార్త:**

మండలంలోని ఎరుగండ్లపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లిగుడి పున:నిర్మాణానికి భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాన్ని ఈనెల 3 ఆదివారం బ్రాహ్మణోత్తములు డేరం భాస్కర్ శర్మ, మంచన హరిబాబుల చేత పూజా కార్యక్రమమూల నిర్వహించబడుతాయని గ్రామ సర్పంచ్ వల్లముల సంతోష్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం దిగ్విజయం చేసేందుకు అమ్మవారి భక్తులు, పుర ప్రముఖులు, స్త్రీలు, గ్రామ పెద్దలు బహుళ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కొండమల్లేపల్లి, మే1, ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల 132/33 సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు జరుగుతున్నందున శనివారం రోజున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొండమల్లేపల్లి, దేవరకొండ, పిఏ పల్లి, చింతపల్లి, నేరడుగొమ్ము మండలాలకు సంబందించి కొన్ని ప్రాంతాలలో విధ్యుత్ సరఫరా నిలిపి వేయడంజరుగుతుందని, వినియోగదారులు సమస్యను దృష్టిలో ఉంచుకొని సహకరించగలరని విధ్యుత్‌శాఖ డీఈ బి. బాల్య నాయక్ ఒక ప్రకటనలో కోరారు.

## కార్మికులను సన్మానించిన సర్పంచ్



**మర్రిగూడ, మే1, ప్రభాతవార్త:**

మే డే సందర్భంగా మండలంలోని ఎరుగండ్లపల్లి గ్రామపంచాయతీ కార్మికులను శుక్రవారం గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంగాని సంస్థ గాని అభివృద్ధికి పునాదులు కార్మికులే తొలిమెట్టుగా నిలబడతారని ఆయన ప్రశంసించారు, గ్రామాలలో శుభ్రత పరిశుభ్రతలో గ్రామపంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేమని సర్పంచి కొనియాడారు. కార్మికుల కష్టానికి తగిన పారతోషికం, గుర్తింపు ఉండేందుకు అందరం కృషి చేయాలని ఆయన ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రవణ్ కుమార్, కాకులవరం నరేందర్ రెడ్డి, వనపర్తి నరసింహ చామకూర ముత్యాలు గౌడ్, ఈరగోని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా. మేడే

**మర్రిగూడ, మే1, ప్రభాతవార్త:**

ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రం ,వివిధ గ్రామాలలో సిఐటియు, సిపిఎం జెండాను ఎగరవేశారు. 140 సంవత్సరాల క్రితం ఎందరో కార్మికులు తమ ప్రాణాలను అర్పించి ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని పోరాటం చేయడం జరిగిందని, నాటి కార్మికుల పోరాట ఫలితంగానే నేడు దేశవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం అమలవుతుందని, కానీ నేడు చిరు ఉద్యోగుల పట్ల, కార్మికుల పట్ల యాజమాన్యాలు అధిక పని భారం మోపడంతో పాటు, సరైన సమయానికి జీతాలు కూడా ఇవ్వడం లేదని నాయకులు పేర్కొన్నారు. సరైన సమయానికి జీతాలు ఇచ్చి, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరిని రెగ్యులరైజేషన్ చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య. మండల కేంద్రంలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి ఏర్పుల యాదయ్య. నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఏర్పుల పద్మ, సల్వోజ్ రామలింగ చారి. మైలారం నరసింహ, గడగోటి వెంకటేష్, పగిళ్ల

## కార్మిక హక్కుల రక్షణకై పోరాడాలి

**రామగిరి ప్రభాతవార్త**



మే డే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా రామగిరి మండల కల్వచర్ల లో భవన నిర్మాణ కార్మిక సీఐటీయు సంఘంఆధ్వర్యంలో 140 వ మే డే వేడుకలను కార్మికులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో స్వామి మాట్లాడుతూ, 1886లో చికాగో నగరంలో కార్మికుల హక్కుల కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు జోహార్లు, మేడే వర్థిల్లాలి  అంటూ నినాదాలు చేస్తూ వారికి ఘనంగా నివాళులర్పించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 8 గంటల పనిదినాన్ని, ఇతర చట్టబద్ధమైన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారు పేర్కొన్నారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల రక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె షరీఫ్, కుసుమ సురేష్, వెంగళ రాములు, బైరి శంకర్, తన్నీరు విష్ణువర్ధన్, రోశయ్య, బనుకు అంజయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు గ్రామాల్లో ఎర్ర జెండాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ చికాగో అమరవీరుల పోరాటాన్ని గుర్తు చేస్తూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తుందన్నారు. అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మికులు పోరాడి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

## ఎల్లమ్మ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖులు

**రాజాపేట మే 1 ప్రభాతవార్త**

రాజాపేట మండలం రఘునాథపురం సర్పంచ్ పల్లె సంతోష్ నివాస గృహంలో ఎల్లమ్మ పండుగ సాంప్రదాయంగా ఘనంగా జరిగింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ఆలేరు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రికార్డులను తిరగరాసేసిన రాజపేట పీఎం శ్రీ పాఠశాల...

**రాజాపేట, మే 1 ప్రభాతవార్త**

రాజపేటలోని పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్ఎస్సి అత్యుత్తమ ఫలితాలతో జిల్లాలోని ప్రత్యేక పాఠశాలగా గుర్తింపు పొందింది. రాజపేట పాఠశాల మెరుగైన అద్భుత ఫలితాలతో జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ చే ప్రశంసలు  అందుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నూరు శాతం ఉత్తీర్ణత అత్యధిక మార్కులతో ప్రధానోపాధ్యా యులు తడక రాజు ఉపాధ్యాయ బృందం శ్రమ ఫలితాలు కనిపించాయి. గత ఏడాది 84 మంది పరీక్షకు హాజరై నూరు శాతం ఉత్తీర్ణత పొందగా ఈసారి 86 మంది పరీక్షకు హాజరై పూర్తి విద్యార్థులు అత్యుత్తమ మార్కు లు దక్కించుకుని నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. 18 మంది 500 కు పైగా మార్కులు సంపాదించుకున్నారు. తెలుగు ఉపాధ్యాయురాలు ఎం. రాజేశ్వరి, మాధవి, హిందీ పి.జె పత్రిసియా, ఇంగ్లీష్ సౌజన్య, శ్యాంసుం దర్, గణితం జె ప్రభాకర్ సునీత, శ్రీదేవి, ఫిజికల్ సైన్స్ దుడుక జానయ్య, ఇప్ప సంజీవులు,  ఫిజికల్ సైన్స్ అనిత, నిర్మల, సోషల్ బి.  లెనిన్, కే.అరుణకుమారి లు చక్కటి విద్యా బోధన చేయడంతో ఫలితాలు సాధించారు. ప్రధానోపాధ్యాయులు తాడ్కరాజు ఆధ్వర్యంలో  ప్రత్యేక శ్రద్ధ, ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత  పరిశీలన, నిత్యం పర్యవేక్షణ, ఉదయం సాయంత్రం వేళలో ప్రతి విద్యార్థిని గమనిస్తూ చూపిన శ్రద్ధతో మంచి ఫలితాలకు బాటలు వేశాయి. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు, పాఠశాలలో వసతులు, ఉత్తమ ఫలితాలు, చక్కటి ఉపాధ్యాయుల చే బోధన విషయాలతో ప్రచారాస్త్రాలుగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థులను చేర్చుకునే కార్యక్రమాలను తడక రాజు బృందం చేపట్టారు. రాజపేట పీఎం శ్రీ ఉన్నత పాఠశాల ఆదర్శవంతంగా నిలిచిందని డీఈఓ కందుల సత్యనారాయణ, ఎంఈఓ చందా రమేష్ ప్రశంసించారు.

## కార్మికుల దినోత్సవం భారీ ర్యాలీ..

# చైర్మన్ స్వప్న సదానందం

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం (మే డే) సందర్భంగా శుక్రవారం జమ్మికుంటలో నిర్వహించిన ర్యాలీ కార్మిక హక్కులపై గట్టిగా స్వరం వినిపించింది. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆమె కార్మిక చట్టాల అమలుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "దేశంలో కార్మికుల కోసం ఎన్నో చట్టాలు ఉన్నా, అవి పుస్తకాలకే పరిమితమవుతున్నాయి. కనీస వేతనాలు, పని గంటలు, భద్రతా ప్రమాణాలు అన్నీ కేవలం కాగితాలపైనే ఉంటున్నాయి. కార్మికులు ఇప్పటికీ అన్యాయానికి గురవుతున్నారు. ఎనిమిది గంటల పనిదినం అనే హక్కు కోసం పూర్వం కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడారు. కానీ నేటికీ అనేక చోట్ల 10 నుండి 12 గంటలు పని చేయిస్తున్నారు. ఇది పూర్తిగా చట్ట విరుద్ధం" అని ఘాటుగా విమర్శించారు. పెత్తందారుల దౌర్జన్యాలను అరికట్టడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని, కార్మిక చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాపాడటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కార్మికుల కోసం ఎనలేని కృషి చేస్తుందని గత ప్రభుత్వాలలో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల కోసం సరైన వేతనం, సామాజిక భద్రత, ఆరోగ్య సదుపాయాలు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తుందని ఆమె స్పష్టం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు, అన్ ఆర్గనైజ్డ్ రంగంలో పనిచేసే కార్మికుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని, వారికోసం ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. జమ్మికుంట పాత మార్కెట్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ గాంధీ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. మార్కెట్‌కు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ కార్మిక హక్కుల కోసం తమ ఐక్యతను చాటారు. మే డే స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, అడ్తిదారుల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, హమాలీ సంఘం అధ్యక్షులు సంబమూర్తి, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు, మార్కెట్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, దాడువాయిలు, మహిళా కార్మికులు, కార్మికులు పాల్గొన్నారు. జమ్మికుంట మున్సిపల్ కార్మికులతో మేడే వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ .. జమ్మికుంట పట్టణ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయంలో వద్ద ఏర్పాటు చేసిన మేడే కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు దొడ్డే సంపత్, రఘుపతి పలువురు సి.ఐ.టి.యు నాయకులతో పాల్గొని మున్సిపల్ కార్మికులకు, కార్యాలయ సిబ్బందికి అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) తెలిపారు. అనంతరం హమాలీ సంఘం వారి ఏర్పాటుచేసిన మేడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొలుగురి సురేష్, కూతడి తిరుపతి, మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, నాయకులు ఎగిత అశోక్, పాతకాల అనిల్, పొనగంటి మల్లయ్య, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు,కార్మికులు, హమాలీ సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.



## పూదరి ఈశ్వరమ్మ చూపు సజీవం.....

### నేత్రదానంతో ఇద్దరి అందుల జీవితాల్లో వెలుగులు...

*జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త;*

కరీంనగర్ జిల్లా, జమ్మికుంట పట్టణంలోని ఆభాది జమ్మికుంట శివాలయం వీధికి చెందిన పూదరి ఈశ్వర (80) శుక్రవారం ఉదయం వృద్ధాప్యంతో మృతి చెందారు. మద్దెర్ల సారంగపాణి సమాచారము మేరకు సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి,డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించగా వారు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో కరీంనగర్ వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ చందు సహకారంతో నేత్రాలను సేకరణ చేసి హైదరాబాద్ వాసన్ ఐ బ్యాంక్ పంపడం జరిగింది. కీర్తిశేషులు పూదరి ఈశ్వరమ్మ నేత్ర దానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు కోడళ్ళు రాజులక్ష్మి ౖ, సంపత్ రజిత. కూతురు అల్లుడు తోడేటి హేమలతశ్యాంసుందర్ లకు సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటికేసి శివానందయ్య , ముత్యాల జగదీశ్వర్ , చిదురాల శ్రీనివాస్ . మద్దెర్ల సారంగపాణి లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,లగిశెట్టి చంద్రమోళి, బంధు మిత్రులకు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.



## స్నేహ పై అవగాహన.

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణ వంక మండల కేంద్రంలో నీ ఐ కె పి కార్యాలయంలో.గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యములో కౌమారదశ బాలికలకు (స్నేహ) భద్రత,పోషకాహార తదితర అంశాలపై వివిధ శాఖల సిబ్బంది శుక్రవారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇదిలా ఉండగా ఆరోగ్య,శిశు సంక్షేమ, షి టీం , ఎ పి ఎం,గ్రామైక్య సంఘాల అధ్యక్షులు,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు పాల్గొని వేసవి కాలంలో కిషోర బాలికల కోసం ఏర్పాటు చేసిన అంశాల పై చర్చించడం జరిగింది.మే నెలలో నిర్వహించ కార్యక్రమాలపై బ్రో చర్ ను పంపిణీ చేసినట్లు ఎ పి ఎం సుధాకర్ వివరించారు.



సుగుణ, అంగన్ వాడి సూపర్ వైజర్ రమ్య రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సత్యం పాల్గొన్నారు.

## క్రమం తప్పని వైద్య పరీక్షలు బాలల ఆరోగ్యానికి భరోసా

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

క్రమం తప్పని వైద్య పరీక్షలు బాలల ఆరోగ్యానికి భరోసా అని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలాభరోసా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 21 మంది పిల్లలకు వైద్యాధికారులు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి, డిప్యూటి డిఎం హెచ్ ఓ గొట్టే శ్రావణ్ కుమార్, బస్తీ దవాఖాన డాక్టర్ జరీనా, డాక్టర్ రమేష్, హుజురాబాద్ సీడీపీఓ మరాఠీ



## పేదోడి సొంతింటి కల నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.....

### మడిపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశం...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి దశలో పేదోడి సొంతింటి కల నెరవేర్చుకొనే విధంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా ఆర్థిక భరోసా కల్పించి ఇందిరమ్మ ఇంటి ద్వారా పేదవాడి సొంతింటి కల నెరవేర్చారని మడిపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమలవెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి



మ్యాకమల్ల అశోక్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ముత్యాల స్వాతిశ్రీకాంత్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు నూతన గృహ ప్రవేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తుందని,ఇందిరమ్మ ఇళ్ల మంజూరి ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా తో పాటు,వారికి మేమున్నమనే ధైర్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా లబ్ధిదారులు ముఖ్య అతిథులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమలవెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కస్తూరి రాములు, వార్డు సభ్యురాలు మర్రి కళ్యాణి,మండల యాదవ సంఘం అధ్యక్షుడు మర్రి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరులో రేపటి నుండి బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం....

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ .

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలము లో నీ చల్లూరు..గొల్లపల్లి గ్రామాల్లో ఆదివారం నుండి భూలక్ష్మి ౖమహాలక్ష్మి ౖ,బొడ్రాయి,పోచమ్మ తల్లి , నాగదేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం 6 వ తేదీ వరకు నిర్వహించ బడుతుందని గ్రామస్థుల సమక్షంలో వేదపండితుల ఆధ్వర్యములో పత్రికముఖంగా శుక్రవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్ రావు,గ్రామ



సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి,మాజీ సర్పంచులు లక్ష్మీ ౖ మళ్ళా రెడ్డి,జ్యోతి రమేష్,నారాయణలు తెలిపారు.దీనిని గ్రామస్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరని కోరారు.

## పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని సన్మానించిన మజీద్ కమిటీ...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త*

;తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో మడిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని ఎండి అఫ్రీన్ 600 మార్కులకు గాను 518 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా ఆలంగిరి మజీద్ కమిటీమడిపల్లి ఆధ్వర్యంలో విద్యార్థిని ఎండి ఆఫ్రిన్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో పై చదువుల్లో ఉత్తమ మార్కులు సాధించి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సుతారీ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని వల్లంపట్ల సుతారి సంఘం ఆధ్వర్యంలో మే డే సందర్భంగా శుక్రవారం జెండా ఆవిష్కరించారు.ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ కేంద్రంలో వున్న బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాల నుండి 29 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చి దేశ కార్మికుల ను బానిసలుగా చేస్తోందని విమర్శించారు.వెంటనే 44 కార్మిక చట్టాలను యాదావిదిగా కొనసాగించాలని,సిరిసిల్లలో పవర్ లూం కార్మికులకు కనీస వేతనం 2023 2024 ప్రకారం 10 పీకులకు 42 పైసలు ఇవ్వాలని, వర్క్ టు ఓనర్ పథకం అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుతారీ సంఘం నాయకులు డప్పు స్వామి,రవీందర్,రవి, రామస్వామి,లచ్చయ్య,బాబు,సలావోద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు ఏర్పాటు చేయాలి



గంభీరావుపేట, ప్రభాతవార్త:

కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శుక్రవారం గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ముందుగా ధాన్యం కుప్పలు, వసతులు పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. మండల పరిధిలోని లింగన్నపేట శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్ మిల్లును తనిఖీ చేశారు. ధాన్యం దిగుమతి ఇతర అంశాలపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే దించుకొని లారీలు పంపాలని సూచించారు. అతను కలెక్టర్ వెంట తహసీల్దార్ మారుతి రెడ్డి లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రములో ఉన్న పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి సర్పంచ్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో కార్మికుల కృషి వెల కట్టలేనిదని సూచించారు.దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిలో కార్మికుల కృషి కీలకమని పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తున్న కార్మికుల సేవలను కొనియాడుతూ,వారి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యువజన సంఘాల అధ్యక్షుడు రేగుల కార్తిక్,మామిడి శ్రీనివాస్,రాకం సుమన్, అంతటి శ్రీకాంత్ గౌడ్, కునబోయిన రఘు,కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల పోరాటమే మేడే కు స్ఫూర్తి

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

అన్ని రంగాల కార్మికులకు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మే డే సందర్భంగా తంగళ్లపల్లి మండలం మండేపల్లి లోని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లో వేడుకలను శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగాప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు.మే డే వేడుకలు ఆనాడు కార్మికుల హక్కుల కోసం పోరాడిన వారి స్ఫూర్తిగా నిర్వహిస్తున్నారని తెలిపారు కార్మికుల కష్టం, చెమట చుక్కలతో రూపు దిద్దుకున్న వస్తువులను మనం నిత్య జీవితంలో ఉపయోగిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిగ్ వర్కర్ల కోసం అసెంబ్లీలో చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేస్తున్నారని, వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. దేశంలోని ఎన్నో పెద్ద



పెద్ద ప్రాజెక్టులు కార్మికుల శ్రమ వల్ల నేటికి చెక్కు చెదరకుండా ఉన్నాయని వివరించారు.వేలాది మంది కార్మికులు పని చేస్తున్న ఆర్టీసీలో ఉన్న సమస్యలను మూడు రోజుల్లోనే సీఎం రేవంత్ రెడ్డి ముంగిపు పలికారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఐటీఐ లను ఏటీసిలుగా అప్ గ్రేడ్ చేసిందని వెల్లడించారు. రతన్ టాటా వారితో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడి.. నూతన టెక్నాలజీకి అనుగుణంగా మండేపల్లి, రుద్రంగికి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు మంజూరు చేశారని వెల్లడించారు.కార్మిక శాఖ ఆద్వర్యంలో అందించే వివిధ పథకాలు వినియోగించాలని పిలుపు నిచ్చారు

## ఆగిపోయిన పాఠశాల పెండింగ్ నిర్మాణం పనులు పూర్తి చేయాలి.

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.ఆగిపోయిన పాఠశాల పెండింగ్ నిర్మాణం పనులు పూర్తి చేయాలని కోరుతూ తంగళ్ళపల్లి ప్రభుత్వ పాఠశాల బాగు కోసం పార్టీలకతీతంగా అందరూ ముందుకు రావాలని పలువురు నాయకులు అన్నారు.యేండ్లు గడుస్తున్నా స్కూల్ నిర్మాణ పెండింగ్ పనులు పూర్తి చేయకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పలువురు నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే

కేటీఆర్ చొరవతో సీఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాల పనులు ప్రారంభమయ్యాయని అన్నారు.ఎన్నికల సమయం,గవర్నమెంట్ మారడంతో స్కూల్ పనులు ముందుకు సాగలేదని పేర్కొన్నారు.స్కూల్ నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్,జిల్లా అధికారులను కోరారు.ఇదే పాఠశాలలో చదివి ఎంతోమంది ఉన్నత స్థానాలలో ఉన్నారని అన్నారు.త్వరలో ఎమ్మెల్యే కేటీఆర్ ను కలిసి పాఠశాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని విన్నవిస్తామని అన్నారు. పార్టీలకతీతంగా పాఠశాల అభివృద్ధికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సర్పంచ్ మోర లక్ష్మీ మ్రరాజం,మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాజన్న,మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,కందుకూరి రామగౌడ్,బండి జగన్,జగత్,శోభ,లింగం,అనిల్ గౌడ్,రమణ తదితరులు పాల్గొన్నారు

## కార్మికలోకం.. కలిసికట్టుగా ఉద్యమించాలి..

### హమాలీ సంఘం నేత శనిగరం అశోక్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

నాటి చికాగో అమరవీరుల స్ఫూర్తితో ప్రజ ఉద్యమాలు గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పటిష్టంగా నిర్మించాలని హమాలీ సంఘం నాయకులు శనిగరం అశోక్, వేల్పుల వినయ్, వేల్పుల కిషోర్, తాపీ కార్మిక సంఘం నాయకులు బండారి కుమార్ కార్మికలోకానికి పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ మేడే దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న హమాలీ సంఘాల నేతలు అర్టీసీ బస్టాండ్ వద్ద, ఇందిరానగర్ గోదాంల వద్ద అశేశంగా తరలివచ్చిన కార్మిక నాయకులు చెల్పూర్ గ్రామసర్పంచ్ వంతడుపుల కస్తూరి రఘు, ఇందిరానగర్–శాలపల్లి గ్రామ సర్పంచ్ కొడిగూటి ప్రవీణ్, మాజీ సర్పంచ్‌లు పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నేరేళ్ల మహేందర్‌గౌడ్‌లు ఎర్రజెండాలు ఎగురవేసి కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు అశోక్, కిషోర్, శంకర్, సర్పంచులు కస్తూరి, ప్రవీణ్‌లు మాట్లాడుతూ గత 140 సంవత్సరాలుగా కార్మిక లోకం శ్రమకు తగ్గ ఫలితం కోసం ఎనిమిది గంటల పని అమలు విధానం కోసం అనాడు చికాగో అమరవీరుల స్ఫూర్తితో ఐక్యంగా ఉండి చేసిన కార్మిక పొరాటాలు నేడు చాలా మేరకు సత్ఫలితాలను ఇచ్చాయని వారు అన్నారు. ఎనిమిది గంటల పని విదానం అమలు చేయాలని కార్మికులందరూ ఐక్యంగా ఉండి పొరాడడంతో ఆ ఫలితం దక్కి నేడు అందరం అనుభవిస్తున్నామన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయని ప్రజాస్వామ్య శాంతియుత మార్గాల ద్వారానే ప్రజ ఉద్యమాలు నిర్మించాలని వారు పిలుపునిచ్చారు. కార్మికులకు 29కోడ్‌లుగా ఉన్న కార్మికచట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకువచ్చారని, దీనితో కార్మికులకు నష్టం వాటిల్లుతుందని వారు ఆవేదన వ్యక్తం చేసారు. కార్పోరేట్ శక్తులు నేటికి



కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నాయని వారు వాపోయారు. అన్ని రంగాలలో అసంఘటితంగా ఉన్న కార్మికులంత ఐక్యంగా ఉండి ఒక్కతాటిపైకి వచ్చి, ఇప్పుడు సమాజంలో పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా జీతభత్యాలు రోజువారి కూలీ వేతనాలు పెరగాలని వారు వాపోయారు. కార్మికుల చట్టాలను కాపాడవల్సిన బాధ్యత సమాజంలోని అన్ని వర్గాల ప్రజలపై ఉందన్నారు. దేశంలో కార్మికులందరికి వారు చేస్తున్న పనిపై చట్టబద్దత లేదని చట్టబద్దత కల్పించవల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని హమాలీ సంఘం నేతలు వాపోయారు. అన్ని రంగాలలో కార్మికులు నేటికి నష్టపోతున్నారని దేశంలో కర్షకులు, కార్మికులు జవానులు సుభిక్షంగా సుం సంతోషాలతో ఉంటేనే ఆ దేశం అభివృద్ది పథంలో నడుస్తుందన్నారు. కార్మికలోకమంత హక్కుల రక్షణ కోసం మేడే స్ఫూర్తితో ముందుకు సాగాలని వారు పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ గ్రామ ఉప సర్పంచ్ నేరేళ్ల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి పంజాల సదానందం, గిన్నారపు శంకర్, మాజీ ఎంపిటిసి పంజాల సదానందం, అంబాల కుమారస్వామి, మిల్కూరి రాంరెడ్డి, ఆకినపల్లి శిరిష, మొలుగూరి ప్రేమ్‌కుమార్, పుల్లల ప్రశాంత్, పబ్బ రమేష్, శనిగరపు కుమర్, ఆకునూరి రాజుల తో పాటు వందలాది మంది కార్మికులు మేడు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతలో అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికులే పురపాలక సంఘానికి నిజమైన వెన్నుముక అని కొనియాడారు. కార్మికుల ఆరోగ్యంపై మున్సిపాలిటీకి ప్రత్యేక శ్రద్ధ ఉందని, అందుకే ప్రతి నెల నిర్ణీత సమయాల్లో ఇలాంటి వైద్య శిబిరాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి కార్మికుడు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఇటువంటి శిబిరాలను సద్వినియోగం చేసుకొని వారి కుటుంబాన్ని ఆరోగ్యంగా కాపాడుకోవాలని ఆయన కోరారు. వైద్యులు కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సూచనలు మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ దార్ల సందీప్ , శ్రీనివాస్, ఉమర్ , మున్సిపల్ సిబ్బంది జిల్లా వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు

## కార్మికుల ఐక్యతకు ప్రతీకగా మే డే వేడుకలు

రూరల్ ప్రభాతవార్త :

వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట మరియు బొల్లారం గ్రామాల్లో మే డే వేడుకలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. కార్మికుల కృషికి గౌరవం తెలుపుతూ గ్రామ ప్రజలు, యువత, కార్మిక సంఘాల ప్రతినిధులు కలిసి ఉత్సాహభరితంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఉదయం గ్రామాల్లో జెండా ఆవిష్కరణతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కార్మికుల హక్కులు, వారి సేవల ప్రాముఖ్యతపై మాట్లాడిన నాయకులు, ప్రతి అభివృద్ధి వెనుక కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమాజంలో కార్మికులకు తగిన గౌరవం, రక్షణ కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.మే డే యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ, ప్రపంచ కార్మిక ఉద్యమ చరిత్రను పలువురు ప్రసంగాల్లో వివరించారు. ఎనిమిది గంటల పని సమయం, సముచిత వేతనాలు, కార్మిక హక్కుల పరిరక్షణ వంటి అంశాలు ఎలా సాధించబడ్డాయో తెలియజేశారు.